నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శనివారం 19-11-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి:29 సంచిక: 83 పేజీలు:6 వెల: రూ.1/-

ఖండాంతర క్షిపణిని పరీక్షించిన ఉత్తర కొరియా

సియోల్ నవంబర్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్): అంతర్జాతీయంగా వస్తున్న ఒత్తిళ్లను ఉత్తర కొరియా ఏమాత్రం పట్టించుకోవడం లేదు. వరుసగా క్షిపణులను పరీక్షిస్తున్నది. ఈ నెల 3న ఏకంగా ఖండాతర క్షిపణిని పరీక్షించింది. తాజాగా శుక్రవారం మరోసారి ఐసీబీఎంని పరీక్షించిందని దక్షిణ కొరియా సైన్యం ధ్రువీకరించింది. ఉత్తర కొరియా అనుమాస్పద ఖండాంతర క్షిపణిని పరీక్షించిందని సియోల్ సైన్యం వెల్లడించింది. ఇది ప్యాంగాంగ్ రూపొందించిన దీర్ఘ శ్రేణి ఆయుధమని, అణ్వాయుధాలను కూడా మోసుకెళ్లగలుగుతుందని చెప్పింది. దీనితో అమెరికాలోని ఏ లక్ష్యాన్నైనా ఛేదించవచ్చని పేర్కొంది. కాగా, ఈ ప్రయోగంతో ఉత్తర కొరియా ఈ ఏడాది ఎనిమిది ఐసీబీఎంలను పరీక్షించినట్లయింది. ఉత్తర కొరియా ఖండాంతర క్షిపణి పరీక్షతో జపాన్ ఆందోళన వ్యక్తం చేసింది. దేశానికి చెందిన హ్వాక్సైడో రీజియన్‌లోని ఎక్స్‌క్లూజివ్ ఎకనమిక్ జోన్ సముద్ర జలాల్లో క్షిపణి పడిందని జపాన్ ప్రధాని ఫుమియో కిషిదా చెప్పారు. ఉత్తర కొరియా చర్య ఎట్టిపరిస్థితుల్లో ఆమోదయోగ్యం కాదన్నారు.

భారత అంతరిక్షయాన రంగంలో మరో చారిత్రక విజయం

దేశంలో తొలి ప్రైవేటు రాకెట్ విక్రమ్-ఎస్ రాకెట్ ప్రయోగం

తిరుపతి నవంబర్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్);భారత అంతరిక్షయాన రంగంలో మరో చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. దేశంలో తొలి ప్రైవేటు రాకెట్ ప్రయోగం విజయవంతమైంది. తిరుపతి జిల్లాలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ షార్ నుంచి శుక్రవారం ఉదయం 11.30 గంటలకు విక్రమ్-ఎస్ రాకెట్ నింగిలోకి వెళ్లింది. హైదరాబాద్ కి చెందిన స్పేస్ స్టార్టప్ అయిన స్కైరూట్ ఏరోస్పేస్ ఈ రాకెట్‌ను రూపొందించింది. విక్రమ్ సారాభాయ్ పేరుమీద దీనికి విక్రమ్-ఎస్ అని నామకరణం చేశారు. దీని పొడవు 6 మీటర్లు కాగా, బరువు 545 కిలోలు. ఇది రెండు భారతీయ, ఒక విదేశీ పేలోడ్లను కక్షలోకి తీసుకెళ్లింది. వాటిలో భారత్, అమెరికా, సింగపూర్, ఇండోనేషియాకు చెందిన విద్యార్థులు అభివృద్ధి చేసిన 2.5 కిలోల పేలోడ్ అయిన ఫన్-శాట్, చెన్నైకి చెందిన ఏరోస్పేస్ స్టార్టప్ స్పేస్ కిడ్జ్ ఉన్నాయి. ఈ మిషన్ ద్వారా దేశంలో అంతరిక్షంలోకి రాకెట్‌ను ప్రయోగించిన తొలి ప్రైవేట్ అంతరిక్ష సంస్థగా స్కైరూట్ అవతరించింది.

బ్రీఫ్ లేని లాయర్.. బ్యాట్ లేని సచిన్‌లాంటివాడు..! : సీజేఐ జస్టిస్ చంద్రచూడ్

న్యూఢిల్లీ, నవంబర్ 18: సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ ఓ కేసు విచారణ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. 'బ్రీఫ్ లేని లాయర్.. బ్యాట్ లేని సచిన్ టెండూల్కర్‌లాంటివాడు' అన్న ఆయన.. 'కోర్టుకు హాజరయ్యే సమయంలో తప్పనిసరిగా కేసుకు సంబంధించిన ఫైల్స్‌ను చదవాలి' అని సూచించారు. సుప్రీంకోర్టులో శుక్రవారం ఓ కేసు విచారణ జరుగుతున్నది. ప్రతివాది తరఫున తాను హాజరైనట్లు ఓ న్యాయవాది కోర్టుకు తెలిపారు. అయితే, కేసుకు సంబంధించిన వివరాలను తనకు తెలపాలని సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ న్యాయవాదికి సూచించారు. సదరు న్యాయవాది స్పందించలేకపోయారు. దీనిపై జస్టిస్ చంద్రచూడ్, జస్టిస్ హిమ కొహ్లీ ధర్మాసనం అసంతృప్తి వ్యక్తం చేసింది. 'మీరు ఈ కేసు ఫైళ్లను చదివారా అని న్యాయవాదిని ప్రశ్నించింది.

ఫైళ్లు లేకుండా కోర్టుకు హాజరుకావద్దని స్పష్టం చేసింది. న్యాయవాది నుంచి ఎలాంటి సమాధానం రాకపోవడంతో సీజేఐ మాట్లాడుతూ.. మీరు పేపర్లు లేకుండా బ్యాండ్, గౌను ధరించడం తప్పని, బ్రీఫ్ లేని లాయర్ బ్యాట్ లేని సచిన్ టెండూల్కర్ లాంటివాడన్నారు. ఇది సరికాదని.. గౌన్, బ్యాండ్ ధరించి వచ్చారని, కానీ దస్త్రాలు లేవని అన్నారు. 'మీ బ్రీఫ్ (కేసు ఫైలు) ఎల్లప్పుడూ మీ వెంట ఉండాలి' అని సూచించారు. సీనియర్ న్యాయవాది లేకుంటే చర్చకు అవకాశం తీసుకోవాలని యువ న్యాయవాదికి సున్నితంగా సూచించారు. కోర్టుకు హాజరైనప్పుడల్లా కేసు ఫైళ్లను చదవాలని, సీనియర్ న్యాయవాదులు గైర్హాజరైనప్పుడు వారి కేసులను వాదించడానికి అవకాశాన్ని తీసుకోవాలని సీజేఐ ధర్మాసనం సూచించింది.

రాష్ట్రంలో ధాన్యం ఉత్పత్తి పెరిగింది: మంత్రి కేటీఆర్

హైదరాబాద్ నవంబర్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్): రాష్ట్రంలో ధాన్యం ఉత్పత్తి పెరిగిందని మంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణ ధాన్యాన్ని కొనలేమని కేంద్రం చేతులెత్తేసిందని వెల్లడించారు. ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. హైదరాబాద్ మాదాపూర్‌లో జరుగుతున్న వెజ్ ఆయిల్, ఆయిల్ సీడ్ రంగంపై గ్లోబల్ రౌండ్ టేబుల్ సదస్సుకు మంత్రి మంత్రులు కేటీఆర్, నిరంజన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఆయిల్ ఉత్పత్తిలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రపంచానికి హైదరాబాద్ వ్యాక్సిన్ క్యాపిటల్‌గా మారిందని మంత్రి కేటీఆర్ అన్నారు. లైఫ్ సైన్సెస్ రంగంలో నగరం పురోగమిస్తున్నదని చెప్పారు. ప్రపంచ ప్రఖ్యాత సంస్థలన్నీ హైదరాబాద్‌లో తమ కార్యాలయాలను ఏర్పాటు చేసుకున్నాయని వెల్లడించారు. టీఎస్ ఐపాస్‌తో పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులు సులభతరం చేశామన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా 15 రోజుల్లో పరిశ్రమలకు అనుమతులు ఇస్తున్నామని చెప్పారు. అమెజాన్ క్యాంపస్ ఏర్పాటుకు 11 రోజుల్లోనే అన్నిరకాల పర్మిషన్లు ఇచ్చామన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరమని చెప్పారు. ఎనిమిదేండ్లలో తెలంగాణలో గ్రీన్ కవర్ 24 శాతం పెరిగిందన్నారు.

సాంకేతిక పరిజ్ఞానం సాయంతో అడవుల సంరక్షణ : మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి

హైదరాబాద్, నవంబర్ 18: రాష్ట్రంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అటవీ ప్రాంత అభివృద్ధికి, అటవిపై ఆధారపడ్డ అట్టడుగు వర్గాలకు ఆర్థిక చేయూతను అందించే విధంగా అటవీ శాఖ చర్యలు తీసుకుంటుందని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు.

యూఎస్ ఎయిడ్ , కేంద్ర అటవీ పర్యావరణ శాఖల సంయుక్త భాగస్వామ్యంతో చేపట్టిన ఫారెస్ట్ ప్లస్ 2.0 కార్యక్రమంలో భాగంగా డెసిషన్ సపోర్ట్ సిస్టం ? ఆగ్రోఫారెస్ట్రీ వెబ్ పోర్టల్, కమ్యూనిటీ బేస్డ్ ఎకో సిస్టం టూరిజం, ఆగ్రోఫారెస్ట్రీ టూల్ అండ్ షేరింగ్ ఆఫ్ ల్యాండ్‌స్కేప్ మేనేజ్‌మెంట్, ప్లానింగ్ అండ్ వర్కింగ్ ప్లాన్ మాన్యువల్ ను మంత్రి లాంఛనంగా ప్రారంభించి మాట్లాడారు.

అటవీ అభివృద్ధి, అడవుల పునరుజ్జీవనం, హరితహారం కార్యక్రమంలో భాగంగా పచ్చదనం పెంపు కోసం తెలంగాణ ప్రభుత్వం కోసం చేస్తున్న కృషిని వివరించారు. నీటిపారుదల ప్రాజెక్టులు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, చెక్ డ్యాంల నిర్మాణం లాంటి నీటి వనరుల సంరక్షణ చర్యల వల్ల భూగర్భ జలాల మట్టం పెరిగిందన్నారు. హరితహారం కార్యక్రమం ద్వారా తెలంగాణ హరిత రాష్ట్రంగా మారుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో యూఎస్ కాన్సులేట్, పాలిటిక్స్ అండ్ ఎకానమిక్స్ చీఫ్ షాన్ రూత్, హైదరాబాద్, అటవీ శాఖ స్పెషల్ సీఎస్ శాంతికుమారి, పీసీసీఎఫ్ అండ్ సీఈవో (కంపా) లోకేష్ జైస్వాల్, యూఎస్ ఎయిడ్ ఇండియా సీనియర్ ఫారెస్ట్రీ అడ్వైజర్ వర్గీస్ పాల్, ఫారెస్ట్ ప్లస్ 2.0 చీఫ్ ఆఫ్ పార్టీ ఉజ్జ్వల్ ప్రధాన్, మెడక్ అడిషనల్ కలెక్టర్ ప్రతిమా సింగ్, ఫారెస్ట్ ప్లస్ రీజనల్ డైరెక్టర్ జి. సాయిలు, అటవీ శాఖ సర్కిల్ హెడ్ లు, అన్ని జిల్లాల అటవీ అధికారులు పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు : తలసాని

హైదరాబాద్, నవంబర్ 18: కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నామని పశు సంవర్ధకశాఖ, సినిమాటోగ్రఫీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. అమీర్‌పేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 400 మంది విద్యార్థులకు అగర్వాల్ సమాజ్ ఆధ్వర్యంలో షూలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలను దత్తత తీసుకుంటున్నట్లు మంత్రి ప్రకటించారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యా బోధన జరగాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ 'మన బస్-మన పాఠశాల' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు.

ఇందు కోసం రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి రూ.7200 కోట్లను కేటాయించార న్నారు. మొదటి విడతలో 33శాతం పాఠశాలలను ఎంపిక చేసి అభివృద్ధి పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా అమీర్‌పేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు రూ.90లక్షల విడుదల చేసినట్లు వివరించింది. వీటితో పాఠశాల భవనం మరమ్మతులు, పెయింటింగ్, టాయిలెట్స్ నిర్మాణం, విద్యుత్, తాగునీటి సౌకర్యం కల్పించడం, ఫర్నీచర్‌ను కొనుగోలు చేయడం వంటి అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వివరించారు.

ఇవే కాకుండా విద్యార్థులకు అవసరమైన క్రీడా సామగ్రి, సాంస్కృతిక ప్రదర్శనలకు కావాల్సిన పరికరాలు, దుస్తులు వంటివి అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పాఠశాలలలో ఇంకా చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించి పూర్తి సమాచారాన్ని 15 రోజుల్లో అందించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని ఆదేశించారు. తాను దత్తత తీసుకుంటున్న పాఠశాలను రాష్ట్రంలోనే ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దుతానని స్పష్టం చేశారు.

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థులు తమ విద్యను ఎలాంటి అడ్డంకులు లేకుండా కొనసాగించే విధంగా చేయూతను అందిస్తున్న అగర్వాల్ సమాజ్ నిర్వహకులను మంత్రి ఈ సందర్భంగా అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎంతో అనుభవం కలిగిన టీచర్స్ ఉన్నారని, సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం, ఉచితంగా యూనిఫాం, పుస్తకాలను అందిస్తున్నదని మంత్రి తెలిపారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముందుగా కనకదుర్గమ్మ దేవాలయంలో అగర్వాల్ సమాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫ్యూరీఫైడ్ వాటర్ కూలర్‌ను మంత్రి ప్రారంభించారు.

గాజాలో ఘోర అగ్నిప్రమాదం.. చిన్నారులు సహా 21 మంది మృతి

న్యూఢిల్లీ, నవంబర్ 18: పాలస్తీనాలోని గాజా నగరంలో ఘోర అగ్నిప్రమాదం జరిగింది. గాజా స్ట్రిప్‌లోని ఓ ఇంట్లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో 21 మంది సజీవ దహనమయ్యారు. వారిలో తొమ్మిది మంది చిన్నారులు ఉన్నారు. గాజాలో అత్యధిక జనసాంద్రత ఉండే జబాలియా శరణార్థుల క్యాంపు ప్రాంతంలోని నాలుగంతస్తుల ఇంట్లో మంటలు చెలరేగాయని అధికారులు చెప్పారు. మొదట చివరి అంతస్తులో మంటలు అంటుకున్నాయని, క్రమంగా అవి బిల్డింగ్ మొత్తానికి వ్యాప్తి చెందాయని వెల్లడించారు. అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదన్నారు. మంటలను అదుపుచేయడానికి చాలా సమయం శ్రమించాల్సి వచ్చిందని చెప్పారు. క్షతగాత్రులను స్థానిక దవాఖానకు తరలించామన్నారు.

తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్‌ను కలిసిన ఏపీ ప్రెస్ అకాడమీ చైర్మన్

హైదరాబాద్ నవంబర్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఏపీ ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు, తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ హైదరబాద్ లోని మీడియా అకాడమీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.

ఏపీ, తెలంగాణ రాష్ట్రాల అకాడమీల్లో జర్నలిస్టుల కోసం ఏర్పాటు చేస్తున్న శిక్షణ, సంక్షేమ కార్యక్రమాలు మరియు పరస్పరం సహకరించుకొనేందుకు గల అవకాశాలను చర్చించారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ సెక్రటరీ నాగులపల్లి వెంకటేశ్వర రావు, అకాడమీ ప్రతినిధులు పాల్గొన్నారు.

అరవింద్ గుర్తుపెట్టుకో..ఎక్కడి నుంచి పోటీ చేసినా వెంటపడి ఓడిస్తాం

- ఎంపీ అరవింద్‌పై తీవ్ర స్థాయిలో మండిపడ్డ ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్ నవంబర్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: నిజామాబాద్ ఎంపీ అరవింద్‌పై ఎమ్మెల్సీ కవిత తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. నిజామాబాద్‌కే అవమానకరంగా ఎంపీ ప్రవర్తన ఉందన్నారు. కాంగ్రెస్ మద్దతుతో యాక్సిడెంటల్‌గా గెలిచారని అన్నారు. అసెంబ్లీలోని శాసనసభాపక్ష కార్యాలయంలో మీడియాతో కవిత మాట్లాడారు. 'ఇవాళ నేను బాధతో మాట్లాడుతున్నా. తెలంగాణ ప్రజలు క్షమించాలి. ప్రజా జీవితంలో ఉన్నప్పుడు నీతి, నిజాయితీ, ఒక పద్ధతి ఉంటుంది. సీఎం కేసీఆర్‌ని అనరాని మాటలు అంటున్నారు. నేను కాంగ్రెస్‌లోకి వెళ్లేందుకు ఖర్గేతో మాట్లాడినట్టు అరవింద్ చెబుతున్నారు.

కాంగ్రెస్‌తో కలిసి గెలిచింది నువ్వు. ఇంత వరకూ నేను ఏ ఒక్కరినీ వ్యక్తిగతంగా విమర్శించలేదు. నా గురించి వ్యక్తిగతంగా మాట్లాడితే ఊరుకోను. నా పుట్టుక, నా భవిష్యత్తు తెలంగాణ, టీఆర్ఎస్. బిడ్డా చెప్తున్నా.. గుర్తుపెట్టుకో. వచ్చే ఎన్నికల్లో ఎక్కడి నుంచి పోటీ చేస్తావో చెయ్ వెంటపడి ఓడిస్తాం' అని అన్నారు. పార్లమెంట్‌లో ఎంపీ అరవింద్ పెర్ఫార్మెన్స్ జీరో అని కవిత అన్నారు. తెలంగాణకు కేంద్రం నుంచి రావాల్సిన నిధులపై ఏనాడు ప్రశ్నించలేదని చెప్పారు. పసుపు బోర్డు తెస్తానని బాండ్ పేపర్ రాసిచ్చి రైతులను మోసం చేశాడని మండిపడ్డారు. ఎంపీ అరవింద్ ఫేక్ సర్టిఫికెట్లపై ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. మరోవైపు ఎమ్మెల్సీ కవితపై ఎంపీ అరవింద్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా.. హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే కాలనీలో గల అరవింద్ ఇంటిని జాగృతి, టీఆర్ఎస్, టీఆర్ఎస్వీ కార్యకర్తలు ముట్టడించారు.

రానున్న సంక్రాంతి నుండి మరోసారి కంటివెలుగు

హైదరాబాద్, నవంబర్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్);రానున్న సంక్రాంతి 'నేత్రపర్వం కానున్నది. రాష్ట్రవ్యాప్తంగా వచ్చే ఏడాది జనవరి 18వ తేదీ నుంచి మరోవిడత కంటివెలుగు కార్యక్రమాన్ని నిర్వహించాలని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు నిర్ణయించారు. గతంలో చేపట్టిన ఈ కార్యక్రమం లక్షల మంది పేద వృద్ధులకు కంటివెలుగును అందించింది. ఊరూరా ఉచితంగా నేత్రపరీక్షలు నిర్వహించిన ప్రభుత్వం.. అవసరమైన వారికి కండ్లజోళ్లనూ అందించింది. ఈ నేపద్యం లో మరోసారి కంటివెలుగు కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించాలని సీఎం కేసీఆర్ అధికారులను ఆదేశించారు. కంటివెలుగు కార్యక్రమం అమలుతీరు, నూతనంగా నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ దవాఖానాలు, ప్రజారోగ్యం తదితర అంశాలపై ప్రగతిభవన్‌లో సీఎం కేసీఆర్ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'గతంలో నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమం ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్నది. ముఖ్యంగా కంటిచూపు కోల్పోయిన పేదలైన వృద్ధులకు ఈ పథకం ద్వారా కంటిచూపు అందింది.

హైదరాబాద్ స్టేట్ గ్యాలరీలో ఇండియన్ ఫోటో ఫెస్టివల్-2022 ప్రారంభం

హైదరాబాద్, నవంబర్ 18: హైదరాబాద్ స్టేట్ గ్యాలరీ ఆఫ్ ఆర్ట్‌లో ఎనిమిదవ ఎడిషన్ ఆఫ్ ఇండియన్ ఫోటో ఫెస్టివల్-2022 ను రాష్ట్ర మంత్రి శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. ఈ ఫోటో ఫెస్టివర్ నేడు, రేపు కొనసాగనుంది. ఈ ఫోటోగ్రఫీ ఫెస్టివల్‌లో 40 దేశాల నుంచి 350 మందికి పైగా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు ఉన్న ఫోటోగ్రాఫర్లు తీసిన 1500 ఫోటోలను ప్రదర్శనలో ఉంచారు.

ఈ కార్యక్రమంలో స్టేట్ గాలరీ ఆఫ్ ఆర్ట్ డైరెక్టర్ డా. లక్ష్మీ, నిర్వాహకులు అక్విన్ మాథ్యూస్, మున్సిపల్ శాఖ మాజీ జాయింట్ డైరెక్టర్ వందన్ కుమార్, హాకీ అసోసియేషన్ చైర్మన్ కొండ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బా కాలేజీలో విష వాయువులు లీక్.. 10 మంది విద్యార్థినులకు అస్వస్థత

హైదరాబాద్, నవంబర్ 18: సికింద్రాబాద్ మారేడ్‌పల్లిలోని కస్తూర్బా కాలేజీలో విష వాయువులు లీక్ అయ్యాయి. ఇంటర్ బ్లాక్‌లోని కెమిస్ట్రీ ల్యాబ్‌లో విద్యార్థినులు ప్రాక్టికల్స్ చేస్తుండగా.. విష వాయువులు లీక్ అయ్యాయి. దీంతో విద్యార్థినులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. 10 మంది విద్యార్థినులు స్పృహ కోల్పోయారు. దీంతో కాలేజీ యాజమాన్యం అప్రమత్తమైంది. బాధిత విద్యార్థినులను చికిత్స నిమిత్తం సమీప ఆస్పత్రికి తరలించారు.

విద్యార్థినులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు పేర్కొన్నారు. ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు.

చరిత్రలో నేటినిజం



(నవంబర్ 19 దారాసింగ్ జయంతి) -రాధశ్రీ

సెల్:9494481210

స్వచ్ఛ భారత్ కలలు సాకారం అయ్యేనా

(19 నవంబర్ "వరల్డ్ టాయిలెట్స్ డే" సందర్భంగా)

నేటి ఆధునిక నానో-డిజిటల్ యుగంలో సహితం ప్రపంచవ్యాప్తంగా సగం జనాభా, దాదాపు 4.2 బిలియన్ల అభాగ్యులు, ముఖ్యంగా బాలికలు, మహిళలు, మరుగుదొడ్లు మరియు పారిశుద్ధ్య పరిసరాలకు దూరంగా ఉండడంతో పాటు 673 మిలియన్ల జనులు బహిరంగ ప్రదేశాల్లో మలమూత్ర విసర్జన చేయడం విచారకరం. 'నిశ్శబ్ద పారిశుద్ధ్య సంక్షోభం' రూపంలో బిలియన్ల ప్రజల ప్రధాన ఆరోగ్య సమస్యగా మరుగుదొడ్ల లభ్యత నిలుస్తున్నది. పారిశుద్ధ్యం, మరుగుదొడ్ల వసతులతో ప్రజారోగ్య భద్రత, కలుషితం కాని పోషకాహార లభ్యత, వ్యక్తిగత ఆరోగ్యం లాంటివి బాలికలకు, మహిళలకు జీవన వరాలుగా మారనున్నాయి. ఐరాస ప్రతిపాదించబడిన 'సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ - 6' లక్ష్యాల ప్రకారం 2030 వరకు విశ్వ మానవాళిని బహిరంగ మలమూత్ర విసర్జణ రహిత (ఓపెన్ డిఫెకేషన్ ఫ్రీ, ఓడియఫ్) స్థితికి చేర్చాలని నిర్ణయించారు. మరుగుదొడ్డి ఒక సాధారణ సౌకర్యమే కాదు, దాని వల్ల కుటుంబ ఆరోగ్య సంరక్షణ, ఆత్మగౌరవ పరిరక్షణ, భయంకర అంటువ్యాధుల అదుపు జరుగుతుంది. టాయిలెట్స్ వినియోగం సాంఘీక, ఆర్థిక, పర్యావరణాలతో విడదీయరాని సంబంధాన్ని కలిగి ఉంటుంది.

ప్రపంచ మరుగుదొడ్ల దినం-2022 నినాదం:

ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి ఉండాలని, మరుగుదొడ్డి కనీస అవసరమని సామాన్య ప్రజలు గుర్తించేలా వివరించే ప్రయత్నంలో భాగంగా ప్రతియేటా 19 నవంబర్ రోజున "ప్రపంచ మరుగుదొడ్ల దినం (వరల్డ్ టాయిలెట్స్ డే)" జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నది. 24 జూలై 2013న ఐరాస 193 సభ్యదేశాలు తీసుకున్న ఏకగ్రీవ తీర్మానం ప్రకారం "అందరికీ పారిశుద్ధ్యం" నినాదంతో 'ప్రపంచ మరుగుదొడ్ల దినం' అధికారికంగా 19 నవంబర్‌న పాటించటం జరుగుతున్నది. ప్రపంచ మరుగుదొడ్ల దినం-2022 నినాదంగా "భూగర్భ జలాలపై పారిశుద్ధ్య సంక్షోభ ప్రభావం" అనే అంశాన్ని తీసుకున్నారు. వాతావరణ మార్పులతో వరదలు, భారీ వర్షాలు వచ్చినపుడు మరుగుదొడ్లు ధ్వంసం కావడం వల్ల అపరిశుభ్ర మరుగుదొడ్ల నీరు వరదనీటిలో కలిసి పలు అనారోగ్య సమస్యలకు, దీర్ఘకాలిక వ్యాధులకు కారణం కావడం జరుగుతున్నది.

అంటువ్యాధుల కట్టడి:

పారిశుద్ధ్యంలో భాగంగా స్వచ్ఛ త్రాగు నీరు, మరుగుదొడ్ల వాడకం, చేతులు శాస్త్రీయంగా శుభ్రం చేసుకోవడం, వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించడం వల్ల కోవిడ్-19, కలరా, టైఫాయిడ్, డిసెంట్రీ, సిస్టొసోమియాసిస్ లాంటి పలు ప్రాణాంతక అంటువ్యాధులు అదుపు చేయబడతాయి. మరుగుదొడ్లలోంచి విడుదలైన వ్యర్థ నీటిలో ఖనిజలవణాలు, శక్తి దాగి ఉంటాయి. ఈ వ్యర్థ జలాలను వ్యవసాయరంగంలో, హరితశక్తి ఉత్పత్తిలో వినియోగించడం శ్రేయస్కరం. ప్రపంచవ్యాప్తంగా 40 శాతం లేదా 3 బిలియన్ల ప్రజలు సబ్బుతో చేతులు శుభ్రం చేసుకోకపోవడం, సురక్షిత నీటి లభ్యతకు దూరంగా ఉండడం విచారకరం. పరిసరాల పరిశుభ్రత లోపించడంతో ప్రతియేటా 4.32 లక్షలు, ప్రతి రోజు 1000 మంది 5 ఏండ్ల లోపు పిల్లలు డయేరియా వ్యాధితో మరణిస్తున్నారు. దాదాపు 80 శాతం మరుగుదొడ్ల అపరిశుభ్ర నీటిని శుద్ధి చేయకుండానే వదులుతున్నారు. 2050 నాటికి 5.7 బిలియన్ల ప్రజలకు తీవ్ర నీటి కొరత రానుందని అంచనా వేస్తున్నారు. పారిశుద్ధ్య చర్యల్లో భాగంగా వ్యర్థనీటి నియంత్రణ, విసర్జిత మలమూత్ర నియంత్రణ, మునిసిపల్ ఘన వ్యర్థాల నియంత్రణ, వర్షనీటి నియంత్రణ, వ్యక్తిగత ఆరోగ్యం, చేతుల పరిశుభ్రత లాంటి పటిష్ట చర్యలు చేపట్టాలి. యునిసెఫ్ వివరాల ప్రకారం ప్రపంచంలో అత్యధికంగా భారత్‌కు చెందిన 620 మిలియన్ల ప్రజలు మరుగుదొడ్ల వసతులకు దూరంగా ఉన్నారు. దేశంలో నెలకొన్న అధిక జనాభా, పేదరికం, నిరక్షరాస్యత, నిరుద్యోగం లాంటి సమస్యలు మానవాళి బతుకుదెరువుపై పలు విష ప్రభావాలకు కారణం అవుతున్నాయి. కలుషిత మలమూత్రాలు, పారిశుద్ధ్య లోపంతో బాలికలు, మహిళలు, శిశుమరణాలు, అంటువ్యాధులు, పోషకాహారలోపం, శరీర పెరుగుదల మందగించడం లాంటి అనారోగ్యాలు కలుగుతాయి.

స్వచ్ఛ భారత్ మిషన్: దేశవ్యాప్తంగా సగం జనాభాకు అందుబాటులో లేని మరుగుదొడ్ల వసతులను కల్పించాలనే సంకల్పంతో 2014లో నరేంద్ర మోదీ ప్రభుత్వం చేపట్టిన 'స్వచ్ఛ భారత్ మిషన్' ద్వారా 600 మిలియన్ల ప్రజలకు 60 నెలల్లో 110 మిలియన్ల మరుగుదొడ్ల వసతులు కల్పించారు. అమృత్, స్మార్ట్ సిటీస్ మిషన్, నేషనల్ హెరిటేజ్ సిటీస్ డెవలప్‌మెంట్ అండ్ ఆగ్మెంటేషన్ యోజన (హృదయ్) లాంటి పథకాలతో జాతీయ స్థాయిలో పారిశుద్ధ్య రంగానికి, సమాజ ఆరోగ్యానికి బాటలు వేస్తున్నారు. పారిశుద్ధ్యరంగానికి పెట్టే ప్రతి రూపాయి ఖర్చుకు 6 నుండి 9 రెట్ల ప్రయోజనం చేకూరుతుందని అంచనా. నగరాలను ఓడియఫ్‌గా మార్చడానికి స్వచ్ఛ భారత్ మిషన్ కారణమైంది. భారతదేశంలో 2001 సంవత్సరంలో 36.41 శాతం కుటుంబాలకు మాత్రమే అందుబాటులో ఉన్న మరుగుదొడ్డి సౌకర్యం 2018 వరకు 97.21 శాతానికి పెరగడం శుభపరిణామం. కేరళ, మిజోరమ్, లక్ష్యద్వీప్‌లలో 100 శాతం మరుగుదొడ్ల వసతులు ఏర్పడ్డాయి. 2018 వివరాల ప్రకారం బీహార్, ఒడిసా, అస్సాం, గోవా లాంటి ఏడు రాష్ట్రాలలో మరుగుదొడ్ల వసతులు జాతీయ సగటు (97.21 శాతం) కన్న తక్కువగా నమోదు అయినాయి. 2018-19 గణాంకాల ప్రకారం గ్రామీణ భారతంలో 93.3 శాతం కుటుంబాలలో మరుగుదొడ్లు ఉన్నాయి.

మహాత్మాగాంధీ 150వ జయంతి సందర్భంగా నరేంద్ర మోదీ ప్రకటన చేస్తూ భారతదేశ గ్రామీణ ప్రాంతాలు బహిరంగ మలమూత్ర విసర్జన రహిత గ్రామాలుగా (ఓడియఫ్) రూపాంతరం చెందాయని 'క్లీన్ ఇండియా' పేరుతో సగర్వంగా ప్రకటించారు. భవిష్యత్ ప్రపంచానికి నైపుణ్య యువతను అందించగల యువభారతదేశంలోని సకల జనులు ఆరోగ్యకర వాతావరణంలో శారీరక మానసిక వికాసంతో విద్యావంతులుగా ఎదిగి, సమగ్ర దేశ ప్రపంచాభివృద్ధిలో పాలుపంచుకోవాలని ఆశిద్దాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా కన్వీనర్ బిల్లా దీపిక

హైదరాబాద్ నవంబర్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్):జాతీయ బిసి సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర మహిళా కన్వీనర్ గా బిల్లా దీపిక నియమితులయ్యారు. ఈ మేరకు బీసీ భవన్ లో జరిగిన కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, , రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య బిల్లా దీపికకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ బీసీ హక్కుల సాధన పోరాటంలో మహిళల పాత్ర కూడా కీలకమైంది అన్నారు. పార్లమెంట్లో బిసిబిల్లు పెట్టాలని, బిసి జనగణన చేపట్టాలని ఆయన కేంద్ర ప్రభుత్వం డిమాండ్ చేశారు. అనంతరం బిల్లా దీపిక మాట్లాడుతూ బీసీ హక్కుల కోసం ముఖ్యంగా బీసీ మహిళల సమస్యలపై తన వంతు పోరాటం చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, బీసీ ఫ్రంట్ చైర్మన్ గొర్రె మల్లేష్ యాదవ్, బీసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు సి. రాజేందర్,బిసి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు అనంతయ్య, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ లాల్ కృష్ణ, బీసీ యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ రాజకుమార్, బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చంటి ముదిరాజ్ లకు దీపిక అభినందన తెలిపారు.

కర్ణాటకలో ఆదాయపు పన్ను విభాగం సోదాలు

న్యూఢిల్లీ, నవంబర్ 18:వివిధ స్థిరాస్తి సంస్థలతో ఉమ్మడి అభివృద్ధి ఒప్పందాలు (జేడీఏలు) చేసుకుని, భారీగా లాభాలు సంపాదించి, వాటికి లెక్కలు చెప్పని కొందరు వ్యక్తుల నివాసాల్లో ఆదాయపు పన్ను విభాగం తనిఖీలు నిర్వహించింది. 20.10.2022, 02.11.2022 తేదీల్లో సోదాలు, స్వాధీనాలు జరిగాయి. బెంగళూరు, ముంబై, గోవాలోని 50కి పైగా ప్రదేశాల్లో సోదాలు జరిగాయి.

భౌతిక పత్రాలు, డిజిటల్ రూపంలో నేర నిర్ధారణ సాక్ష్యాలను తనిఖీల సమయంలో అధికారులు గుర్తించి, స్వాధీనం చేసుకున్నారు. విక్రయ ఒప్పందాలు, అభివృద్ధి ఒప్పందాలు, అక్యుపెన్సీ సర్టిఫికెట్లకు (ఓసీ) సంబంధించిన ఆధారాలను స్వాధీనం చేసుకున్నారు. జేడీఏల ద్వారా వివిధ అభివృద్ధి సంస్థలకు భూమిని బదిలీ చేయడం వల్ల వచ్చిన మూలధన లాభాలను, అధికారులు ఓసీలు జారీ చేసిన తర్వాత కూడా భూ యజమానులు వెల్లడించలేదని ఈ సాక్ష్యాల్లో వెల్లడైంది.

భూమి కొనుగోలు మొత్తం, ఇతర ఖర్చులను కృత్రిమంగా పెంచడం ద్వారా మూలధన లాభాలను తగ్గించి చూపడం, బదిలీ చేసిన భూమికి సంబంధించిన పూర్తి విలువను వెల్లడించకపోవడం వంటి సంఘటనలు అనేక సందర్భాల్లో జరుగుతున్నాయి. మూలధన లాభాలు ఆర్జించినా కూడా కొంతమంది భూ యజమానులు ఆదాయ పన్ను పత్రాలను కూడా దాఖలు చేయట్లేదని వెల్లడైంది. అధికారుల విచారణ ఎదుర్కొన్నప్పుడు సంబంధిత మదింపుదారులు తమ తప్పులను అంగీకరించారు. ఆర్జించిన మూలధన లాభాలను వెల్లడించడానికి, పన్నులు చెల్లించడానికి అంగీకరించారు.

తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (TUWJ - IJU)
ఆహ్వానము
TUWJ Telangana State Union of Working Journalists
యాదాద్రి భువనగిరి జిల్లా ద్వితీయ మహాసభ
తేది : 20-11-2022 ఆదివారం, ఉ॥ 11-00 గం॥లకు
స్థలం : మహాకవి దాశరథి అవార్డు గ్రహీత డాక్టర్ తిరునగరి ప్రాంగణం, S.L.N.S. కన్వెన్షన్ హాల్ (పాత గ్రీన్‌లాండ్), కలెక్టరేట్‌రోడ్, భువనగిరి.
ముఖ్య అతిథులు :
శ్రీమతి గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి గారు, ప్రభుత్వ విప్, ఆలేరు ఎం.ఎల్.ఏ.
శ్రీ పైళ్ళ శేఖర్‌రెడ్డి గారు, ఎం.ఎల్.ఏ, భువనగిరి.
శ్రీ ఎలిమినేటి కృష్ణారెడ్డి గారు, ఎం.ఎల్.సి.
శ్రీ కె. శ్రీనివాస్ రెడ్డి గారు, ఐ.జె.యు. అధ్యక్షులు
గౌరవ అతిథులు :
శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గారు, యం.పి. భువనగిరి.
శ్రీ ఎలిమినేటి సందీప్‌రెడ్డి గారు, జడ్.పి. చైర్మన్, యాదాద్రి భువనగిరి.
విశిష్ట అతిథులు :
శ్రీ గాదరి కిషోర్ కుమార్ గారు, ఎం.ఎల్.ఏ. తుంగతుర్తి.
శ్రీ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గారు, ఎం.ఎల్.ఏ. మునుగోడు.
శ్రీ చరుమల్ల పంగయ్య గారు, ఎం.ఎల్.ఏ. నకిరేకల్.
శ్రీ గొంగిడి మహేందర్ రెడ్డి గారు, డి.సి.సి.బి. చైర్మన్, టెస్కాబ్ ఉపాధ్యక్షులు
శ్రీమతి పమేలా సత్పతి గారు, I.A.S. జిల్లా కలెక్టర్ & జిల్లా మెజిస్ట్రేట్, యాదాద్రి భువనగిరి.
శ్రీ కె. నారాయణ రెడ్డి గారు, I.P.S. డి.సి.పి. యాదాద్రి జోన్
ఆత్మీయ అతిథులు :
శ్రీ నగునూరి శేఖర్ గారు, రాష్ట్ర అధ్యక్షులు TUWJ (IJU)
శ్రీ విరాహత్ అలీ గారు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి TUWJ (IJU)
శ్రీ వై. నరేందర్ రెడ్డి గారు, జాతీయ కార్యదర్శి, ఐజెయు
శ్రీ యం.డి. యూసుఫ్‌బాబు గారు, అధ్యక్షులు, రాష్ట్ర చిన్న, మధ్య తరహా పత్రికల సంఘం
శ్రీ కె. సత్యనారాయణ గారు, జాతీయ కార్యవర్గ సభ్యులు, ఐజెయు
శ్రీ ఎలిమినేటి ఇంద్రారెడ్డి గారు, జాతీయ కౌన్సిల్ సభ్యులు, ఐజెయు
శ్రీ ఎనబోయిన ఆంజనేయులు గారు, చైర్మన్, భువనగిరి పురపాలక సంఘం
శ్రీ భువనగిరి మల్లేష్ గారు, జాతీయ కౌన్సిల్ సభ్యులు, ఐజెయు
శ్రీ యంబ నరసింహులు గారు, జాతీయ కౌన్సిల్ మాజీ సభ్యులు, ఐజెయు
శ్రీ మరాఠి రవి గారు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, TUWJ
పత్రిక అతిథులు :
శ్రీ పి.వి. శ్యాంసుందర్ రావు గారు, జిల్లా బి.జె.పి. అధ్యక్షులు, యాదాద్రి భువనగిరి.
శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు, డి.సి.సి. అధ్యక్షులు, యాదాద్రి భువనగిరి.
శ్రీ కంచర్ల రామకృష్ణా రెడ్డి గారు, జిల్లా టి.ఆర్.ఎస్. అధ్యక్షులు, యాదాద్రి భువనగిరి.
శ్రీ గోద శ్రీరాములు గారు, సి.పి.ఐ. జిల్లా కార్యదర్శి, యాదాద్రి భువనగిరి.
శ్రీ ఎం.డి. జహంగీర్ గారు, సి.పి.ఎం. జిల్లా కార్యదర్శి, యాదాద్రి భువనగిరి
శ్రీ పి. వెంకటేశ్వర్ రావు గారు, డి.పి.ఆర్.ఓ. యాదాద్రి భువనగిరి.
నివేదిక సమర్పణ : ఎలిమినేటి జహంగీర్, జిల్లా ప్రధాన కార్యదర్శి
TUWJ (IJU) యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ

రబీ పంట కాలానికి అవసరమైన యూరియా,డీఏపీ, ఎంఓపి, ఎన్పీకే, ఎస్ఎస్పీ ఎరువులు దేశంలో అందుబాటులో ఉన్నాయి

న్యూఢిల్లీ, నవంబర్ 18:తిరుచ్చి, తమిళనాడు, రాజస్థాన్‌లలో ఎరువుల కొరత ఉందని కొన్ని పత్రికల్లో కథనాలు వచ్చాయి. ఈ కథనాలు వాస్తవాలకు దూరంగా ఉన్నాయి. దేశంలో రబీ సీజన్ అవసరాలకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేయడం జరిగింది. అన్ని రాష్ట్రాలకు అవసరమైన ఎరువులను కేంద్రం సరఫరా చేస్తోంది. సరైన జిల్లా అంతర్ జిల్లా ఉ అంతర్-జిల్లా పంపిణీ వ్యవస్థ ద్వారా రాష్ట్రంలో ఎరువులు సరఫరా చేయాల్సిన బాధ్యత సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది.

దేశంలో 2022-23 పంట కాలంలో 180.18 ఎల్ఎంటీల యూరియా అవసరం ఉంటుందని అంచనా వేయడం జరిగింది. 16.11.2022 నాటికి 57.40 ఎల్ఎంటీల అవసరం ఉంటుంది. అయితే, 16.11.2022 నాటికి ఎరువుల విభాగం 92.54 ఎల్ఎంటీల యూరియాను అందుబాటులో ఉంచింది. ఈ సమయంలో 38.43 ఎల్ఎంటీల యూరియా అమ్మకాలు జరిగాయి. రాష్ట్రాల వద్ద 54.11 ఎల్ఎంటీల యూరియా నిల్వలు ఉన్నాయి. దీనితో పాటు యూరియా ఉత్పత్తి చేస్తున్న ప్లాంటుల వద్ద 1.05 ఎల్ఎంటీల యూరియా, ఓడ రేవుల్లో 5.05 ఎల్ఎంటీల యూరియా నిల్వలు ఉన్నాయి. యూరియా అవసరాలు తీర్చడానికి ఈ నిల్వలు సరిపోతాయి.

దేశంలో 2022-23 పంట కాలంలో 55.38 ఎల్ఎంటీల డీఏపీ అవసరం ఉంటుందని అంచనా వేయడం జరిగింది. 16.11.2022 నాటికి 26.98 ఎల్ఎంటీల డీఏపీ అవసరం ఉంటుంది. అయితే, 16.11.2022 నాటికి ఎరువుల విభాగం 36.90 ఎల్ఎంటీల డీఏపీను అందుబాటులో ఉంచింది. ఈ సమయంలో 24.57 ఎల్ఎంటీల డీఏపీ అమ్మకాలు జరిగాయి. రాష్ట్రాల వద్ద 12.33 ఎల్ఎంటీల డీఏపీ నిల్వలు ఉన్నాయి. దీనితో పాటు యూరియా ఉత్పత్తి చేస్తున్న ప్లాంట్ల వద్ద 0.51 ఎల్ఎంటీల డీఏపీ , ఓడ రేవుల్లో 4.51 ఎల్ఎంటీల డీఏపీ నిల్వలు ఉన్నాయి. డీఏపీ అవసరాలు తీర్చడానికి ఈ నిల్వలు సరిపోతాయి.

దేశంలో 2022-23 పంట కాలంలో 14.35 ఎల్ఎంటీల ఎంఓపి అవసరం ఉంటుందని అంచనా వేయడం జరిగింది. 16.11.2022 నాటికి 5.28 ఎల్ఎంటీల ఎంఓపి అవసరం ఉంటుంది. అయితే, 16.11.2022 నాటికి ఎరువుల విభాగం 5.28 ఎల్ఎంటీల ఎంఓపి అందుబాటులో ఉంచింది. ఈ సమయంలో 3.01 ఎల్ఎంటీల ఎంఓపి అమ్మకాలు జరిగాయి. రాష్ట్రాల వద్ద 5.03 ఎల్ఎంటీల ఎంఓపి నిల్వలు ఉన్నాయి. దీనితో పాటు ఓడ రేవుల్లో 1.17 ఎల్ఎంటీల ఎంఓపి నిల్వలు ఉన్నాయి. ఎంఓపి అవసరాలు తీర్చడానికి ఈ నిల్వలు సరిపోతాయి.

దేశంలో 2022-23 పంట కాలంలో 56.97 ఎల్ఎంటీల ఎన్ పి కె అవసరం ఉంటుందని అంచనా వేయడం జరిగింది. 16.11.2022 నాటికి 20.12 ఎల్ఎంటీల ఎన్ పి కె అవసరం ఉంటుంది. అయితే, 16.11.2022 నాటికి ఎరువుల విభాగం 40.76 ఎల్ఎంటీల ఎన్ పి కె ను అందుబాటులో ఉంచింది. ఈ సమయంలో 15.99 ఎల్ఎంటీల ఎన్ పి కె అమ్మకాలు జరిగాయి. రాష్ట్రాల వద్ద 24.77 ఎల్ఎంటీల ఎన్ పి కె నిల్వలు ఉన్నాయి. దీనితో పాటు ఎన్ పి కె ఉత్పత్తి చేస్తున్న ప్లాంట్ల వద్ద 1.24 ఎల్ఎంటీల ఎన్ పి కె , ఓడ రేవుల్లో 2.93 ఎల్ఎంటీల ఎన్ పి కె నిల్వలు ఉన్నాయి. ఎన్ పి కె అవసరాలు తీర్చడానికి ఈ నిల్వలు సరిపోతాయి.

దేశంలో 2022-23 పంట కాలంలో 33.64 ఎల్ఎంటీల ఎస్ఎస్పీ అవసరం ఉంటుందని అంచనా వేయడం జరిగింది. 16.11.2022 నాటికి 14.05 ఎల్ఎంటీల ఎస్ఎస్పీ అవసరం ఉంటుంది. అయితే, 16.11.2022 నాటికి ఎరువుల విభాగం 24.79 ఎల్ఎంటీల ఎస్ఎస్పీ అందుబాటులో ఉంచింది. ఈ సమయంలో 9.25 ఎల్ఎంటీల ఎస్ఎస్పీ అమ్మకాలు జరిగాయి. రాష్ట్రాల వద్ద 15.54 ఎల్ఎంటీల ఎస్ఎస్పీ నిల్వలు ఉన్నాయి. దీనితో పాటు ఎస్ఎస్పీ ఉత్పత్తి చేస్తున్న ప్లాంట్ల వద్ద 1.65 ఎల్ఎంటీల ఎస్ఎస్పీ అవసరాలు తీర్చడానికి ఈ నిల్వలు సరిపోతాయి.అందువల్ల, దేశంలో యూరియా, డీఏపీ, ఎంఓపి, ఎన్ పి కె మరియు ఎస్ఎస్పీ ఎరువుల లభ్యత రబీ పంట కాలం అవసరాలకు సరిపోతుంది.

లిక్కర్ స్కామ్..ఆ విమానాశ్రయం మాయేనా?

విజయవాడ నవంబర్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్);దేశవ్యాప్తంగా ఢిల్లీ లిక్కర్ కుంభకోణం ప్రకంపనలు సృష్టిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ కుంభకోణంలో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన కీలక వ్యక్తులు ముఖ్య పాత్ర పోషించారని ఈడీకి పక్కా ఆధారాలు అందాయని తెలుస్తోంది. ఈ కోవలోనే వైసీపీ ముఖ్య నేత విజయసాయిరెడ్డి అల్లుడు సోదరుడు శరత్ చంద్రారెడ్డిని ఈడీ అరెస్టు చేసిందనే వార్తలు గుప్పుమంటున్నాయి.అదేవిధంగా శరత్చంద్రారెడ్డి భార్య కనికారెడ్డికి చెందిన జెట్ సెట్ గో విమానాల్లోనే మాయాజాలమంతా నడిచిందనే గుసగుసలు వినిపిస్తున్నాయి. తెలుగునాట ప్రధాన మీడియా సైతం ఈ కోణంలోనే కథనాలు ప్రచురిస్తోంది. ముఖ్యంగా ఆమె ప్రైవేటు విమానాలు అరెంజ్ చేసేవారని చెబుతున్నారు. ఆ ప్రైవేట్ విమానాల ద్వారా భారీ ఎత్తున డబ్బు తరలించారని ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అనుమానాలు వ్యక్తం చేస్తోంది.తాజాగా ఒక ప్రధాన పత్రిక సంచలన కథనం ప్రచురించింది. గన్నవరం విమానాశ్రయం నుంచే అసలు కథంతా నడిచిందని పేర్కొంది. జగన్ ప్రభుత్వంలో కీలక ప్రజాప్రతినిధి ఒకరు తరచూ పెద్దపెద్ద సూట్ కేసులతో గన్నవరం నుంచి వెళ్తున్నారని.. తిరిగి వచ్చేటప్పుడు మాత్రం ఆ సూట్ కేసులు ఉండటం లేదని బాంబుపేల్చింది. గన్నవరం విమానాశ్రయం నుంచి తరచూ ఈ వైసీపీ కీలక ప్రజాప్రతినిధి ఢిల్లీ వెళ్తున్నారని.. ఇందుకోసం ప్రైవేటు చార్టర్డ్ విమానాలు వినియోగిస్తున్నారని ఆ పత్రిక కథనం పేర్కొంది.అంతేకాకుండా గన్నవరం విమానాశ్రయంలో తమకు అనుకూలురైన అధికారులను పెట్టుకుని పనికానిచ్చేస్తున్నారని ఆ పత్రిక వెల్లడించింది. కేంద్ర బలగాలు విజయవాడ విమానాశ్రయంలో ఉండాల్సి ఉండగా.. రాష్ట్ర ప్రభుత్వ పోలీసులు విమానాశ్రయంలో రక్షణ విధులు నిర్వర్తిస్తున్నారని ఆ పత్రిక వివరించింది.

రాష్ట్ర ప్రభుత్వ పెద్దలకు అత్యంత సన్నిహితంగా ఉండే అధికారి పర్యవేక్షణలో ఏపీ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్(ఎస్పీఎఫ్) విజయవాడ విమానాశ్రయానికి భద్రత కల్పిస్తోందని ఆ పత్రిక తన కథనంలో తెలిపింది. ఈ నేపథ్యంలో ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) గన్నవరం విమానాశ్రయం నుంచి బయలుదేరి వెళ్లిన చార్టర్డ్ విమానాలపై దృష్టి సారించిందని ఆ పత్రిక వెల్లడించింది. నెలకు 15కు తగ్గకుండా ఢిల్లీకి వెళ్తుండటంతో వాటిలో ప్రయాణించిన వ్యక్తుల వివరాలను ఈడీ సేకరిస్తోందని తెలిపింది.అత్యంత విశ్వసనీయ సమాచారం ప్రకారం.. చార్టర్డ్ విమానాల్లో వెళ్లే వ్యక్తులు తీసుకెళ్లిన భారీ లగేజీని విమానాశ్రయంలో సరిగా తనిఖీ చేయడం లేదని తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వానికి అనుకూలురైన అధికారులను పెట్టుకుని.. సులువుగా తమ పని జరిగిపోయేలా వ్యవహరిస్తున్నారని ఆ పత్రిక పేర్కొంది. గన్నవరం విమానాశ్రయంలో ఉన్న గ్రౌండ్ లెవల్ సిబ్బందే వైసీపీ ముఖ్య ప్రజాప్రతినిధి తెచ్చిన సూట్ కేసులను చార్టర్డ్ విమానాల్లో సర్దుతున్నారని ఆ పత్రిక బాంబు పేల్చింది.గన్నవరం విమానాశ్రయం నుంచి చార్టర్డ్ విమానాల్లో ప్రయాణించిన వ్యక్తుల పేర్లు కూడా పూర్తిగా కాకుండా ఒక్కోసారి ఒక్కో విధంగా ఉంటున్నాయని ఆ పత్రిక తెలిపింది. చార్టర్డ్ విమానాలు నడుపుతున్న కనికా రెడ్డి బంధువు కూడా 'సాయి' అని ఒకసారి 'విజయ్' అని మరోసారి 'ఎస్.విజయ్' అని ఇంకోసారి 'వీఎస్ రెడ్డి' అని కూడా విమానం అద్దెకు తీసుకున్నట్లు పేర్కొంది. జగన్ ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించే ఓ నాయకుడు నేరుగా గన్నవరం రన్వే పైకి వాహనంలో వెళ్లి భారీ లగేజీతో ఢిల్లీ వెళుతున్నట్లు విజయవాడలో చర్చ జరుగుతోందని ఆ పత్రిక వెల్లడించింది.అదేవిధంగా గన్నవరం విమానాశ్రయంలో ఎక్కువ అధికారాలుండే అధికారి ఏపీ ప్రభుత్వ పెద్దల సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అని ఆ పత్రిక తన కథనంలో పేర్కొంది. రాయలసీమకు చెందిన ఒక మంత్రి సిఫారసుతో ఆయన్ను నియమించినట్లు ప్రచారం జరుగుతోందని వివరించింది. తరచూ ఢిల్లీకి వెళ్లే ఆ మంత్రి కేంద్ర కేబినెట్లో తెలుగు మాట్లాడే మంత్రి ద్వారా ఈ అధికారిని విజయవాడలో నియమించేలా చేశారని ఆ పత్రిక బాంబుపేల్చింది.

ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడం కోసం ఆర్థిక సహాయం అనే అంశంపై మూడవ 'నో మనీ ఫార్ టెర్రర్' మంత్రుల స్థాయి సమావేశం

న్యూఢిల్లీ, నవంబర్ 18:ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడం కోసం ఆర్థిక సహాయం అనే అంశం పై ఉగ్రవాదం కోసం ఎటువంటి ధనం లభించదు ('నో మనీ ఫార్ టెర్రర్' - ఎన్ఎమ్ఎఫ్ టి) పేరిట మంత్రుల స్థాయి మూడో సమ్మేళనం నవంబర్ 18వ తేదీ నాడు ఉదయం పూట 9:30 గంటల కు న్యూ ఢిల్లీ లో హోటల్ తాజ్ పేలిస్ లో జరగనుండగా ఆ కార్యక్రమం లో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ పాల్గొని ప్రారంభోపన్యాసాన్ని ఇవ్వనున్నారు.

నవంబర్ 18వ, 19వ తేదీల లో జరుగనున్న రెండు రోజుల సమ్మేళనం ఉగ్రవాదాని కి వ్యతిరేకం గా ఆర్థిక సహాయం పై ప్రస్తుత అంతర్జాతీయ స్థాయి లో తీసుకొంటున్న చర్యల యొక్క ప్రభావశీలత తో పాటు గా సరికొత్త గా ఎదురవుతున్న సవాళ్ళ ను పరిష్కరించడం కోసం అవసరపడే చర్యల విషయం లో కూడా చర్చలు జరపడానికి సమావేశం లో పాలుపంచుకొనే దేశాలు మరియు సంస్థల కు ఒక విశిష్టమైన వేదిక ను సమకూర్చనుంది. ఈ సమ్మేళనం ఏప్రిల్ 2018 ఏప్రిల్ లో పేరిస్ లో మరియు 2019 నవంబర్ లో మెల్ బర్న్ లో నిర్వహించిన రెండు సమ్మేళనాల యొక్క అనుభవం మరియు ఉపదేశాల వెలుగు లో ముందుకు పోనున్నది. అంతేకాక, ఉగ్రవాదుల కు ద్రవ్య సహాయాన్ని అందకుండా చేయడానికి మరియు తమ కార్యప్రణాళికల ను అమలుపరచే క్రమం లో అనుమతి పొందే అధికార క్షేత్రాల కు చేరుకొనే సౌలభ్యం కోసం ప్రపంచ వ్యాప్త సహకారాన్ని పెంపొందింపచేసే దిశ లో సంప్రదింపులను జరపనుంది. ఈ సమ్మేళనం లో ప్రపంచం నలు మూలల నుండి మంత్రులు, బహుళ పక్ష సంస్థల ప్రముఖులు, ఇంకా ఫినాన్శల్ ఏక్షన్ టాస్క్ ఫోర్స్ (ఎఫ్ఎటిఎఫ్) ప్రతినిధిమండలి యొక్క ప్రముఖులు కలుపుకొని దాదాపు గా 450 మంది పాలుపంచుకోనున్నారు.

సమ్మేళనం జరిగే క్రమం లో, నాలుగు సమావేశాల లో చర్చోపచర్చల ను కొనసాగించడం జరుగుతుంది. ఈ నాలుగు సమావేశాలు 'ఉగ్రవాదం మరియు ఉగ్రవాద సంబంధి ఆర్థిక సహాయం లో ప్రపంచ వ్యాప్తం గా నెలకొన్న ధోరణులు', 'ఉగ్రవాదం కోసం నిధుల ను ఔపచారిక మరియు అనౌపచారిక చానల్స్ ను ఉపయోగించడం', 'సరికొత్త గా ఉనికి లోకి వస్తున్నటువంటి సాంకేతికత

నిరుద్యోగులకు, యువకులకు ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం

మెదక్, నవంబర్ 18: నేటినిజం ప్రతినిధి):ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం నిరుద్యోగులకు, యువకులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ కుమార్ అన్నారు..శుక్రవారం మెదక్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిరుద్యోగులకు ,యువతి యువకులకు, వివిధ డిపార్ట్మెంట్లో స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ తీసుకున్న వారికి ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది... ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..స్వయం ఉపాధి కల్పన కొరకు సూక్ష్మ, మరియు లఘు, పరిశ్రమలు, స్థాపించడం కోసం(ఖఓఇఉఖ) ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం ద్వారా ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. నిరుద్యోగులు యువకులు ఉపయోగించుకోవాలని సూచించారు..నూతనంగా ప్రారంభించే సూక్ష్మతరహా పరిశ్రమలకు రుణ సదుపాయం అందించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా తయారీ రంగ పరిశ్రమలకు 50 లక్షల వరకు, సేవా రంగ పరిశ్రమలకు 20 లక్షల వరకు బ్యాంకు రుణం అందిస్తుందని తెలిపారు...దీనికి 15శాతం నుండి 35 శాతం వరకు రాహితి లభిస్తుంది అలాగే లబ్ధిదారుని వాటా ప్రాజెక్టు వ్యయంలో 5దు శాతం నుండి 10% వరకు ఉండాలని తెలిపారు..ప్రతిభావంతంగా నిర్వహించబడుతున్న ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం ఖఓఇఉఖ , ముద్ర. (ఓజఆఖీం),ఖీఇఉఖ పరిశ్రమలు విస్తరణ కొరకు రెండో ఆర్థిక సహాయం కింద .తయారీ రంగానికి ఒక కోటీ వరకు, సేవారంగంలో 25 లక్షల వరకు రుణ సదుపాయం అందించడం జరుగుతుందని ప్రాజెక్టు వ్యయంలో 15% వరకు ప్రభుత్వం రాయితీ అందిస్తుందన్నారు .. 18 సంవత్సరాలు నిండి ఉండాలి. దీనికి ఆదాయ పరిమితి లేదు,.ఐదు లక్షల ప్రాజెక్టు వ్యయం వరకు ఎటువంటి విద్యారత అవసరం లేదు.. తయారురంగం పరిశ్రమకు 10 లక్షలు, సేవా రంగ పరిశ్రమకు 5 లక్షలకు పైబడిన వ్యయంకు కలిగిన ప్రాజెక్టుకు కనీస విద్యారత ఎనిమిదో తరగతి ఉండాలన్నారు ఆసక్తి అర్హత కలిగిన వారు క్రింది వెబ్సైట్లో లిలిలి.ఎలతిఇనీనిశ్రీతినివ.ణనీల.తిని/జూఎవణజూవజూనీతీబిజీశ్రీ దరఖాస్తు చేసుకోవాలన్నారు.... ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల అధికారి కృష్ణమూర్తి. లీడ్ డిస్ట్రిక్ మేనేజర్ వేణుగోపాలరావు, ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ విష్ణుమూర్తి, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ కేశురాం, మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ జెమ్లానాయక్, ఎస్సి కార్పొరేషన్ విజయలక్ష్మి, మెప్మా, కాదిబోర్డ్ సిబ్బంది పాల్గొన్నారు..

ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌పై ఈసీ గుర్రు.. గుజరాత్ ఎన్నికల విధుల నుంచి ఐఏఎస్ అధికారి తొలగింపు

అహ్మదాబాద్, నవంబర్ 18:: ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌పై ఎన్నికల సంఘం (ఈసీ) ఆగ్రహం వ్యక్తం చేసింది. ఒక ఐఏఎస్ అధికారిని ఎన్నికల విధుల నుంచి తొలగించింది. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న గుజరాత్‌లో ఈ సంఘటన జరిగింది. ఉత్తరప్రదేశ్ కేడర్‌కు చెందిన ఐఏఎస్ అధికారి అభిషేక్ సింగ్‌ను అహ్మదాబాద్‌లోని బాపునగర్, అసర్వా నియోజకవర్గాలకు జనరల్ అబ్జర్వర్‌గా ఈసీ నియమించింది. అయితే ఆ హోదా బోర్డు ఉన్న కారుతో ఫోటో దిగిన ఆయన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. గుజరాత్ ఎన్నికల పరిశీలకుడిగా విధుల్లో చేరినట్లు అందులో పేర్కొన్నారు. అలాగే మరో ముగ్గురు అధికారులతో కలిసి సాయుధ సెక్యూరిటీ మధ్య దిగిన మరో ఫొటోను కూడా అందులో పోస్ట్ చేశారు. ఇవే ఫొటోలను ట్విట్టర్‌లో కూడా పోస్ట్ చేయగా అవి సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.కాగా, ఐఏఎస్ అధికారి అభిషేక్ సింగ్, సోషల్‌మీడియాలో పోస్ట్ చేసిన ఫొటోలపై ఈసీ స్పందించింది. పబ్లిసిటీ స్టంట్ కోసం ఎన్నికల విధుల హోదా తెలిపే ఫొటోలను ఆయన పోస్ట్ చేసినట్లు ఆరోపించింది. ఈ నేపథ్యంలో ఎన్నికల విధుల నుంచి ఆయనను తొలగించింది. వెంటనే ఆ నియోజకవర్గాన్ని వదిలి వెళ్లాలని, మాతృ కేడర్‌కు రిపోర్ట్ చేయాలని ఆదేశించింది.అలాగే ఎన్నికల విధుల కోసం ఐఏఎస్ అధికారి అభిషేక్ సింగ్‌కు కల్పించిన ప్రభుత్వ వాహనం, భద్రతను కూడా ఈసీ ఉపసంహరించింది. ఆయన స్థానంలో మరో ఐఏఎస్ అధికారి క్రిషన్ బాజ్‌పాయ్‌కు ఆ ఎన్నికల బాధ్యతలను అప్పగించింది. మరోవైపు డిసెంబర్ 1, 5న గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. డిసెంబర్ 8న కౌంటింగ్ నిర్వహించి ఫలితాలు వెల్లడిస్తారు.

రాహుల్‌గాంధీ వ్యాఖ్యలను మహారాష్ట్ర కాంగ్రెస్ నేతలు కూడా అంగీకరించరు: సంజయ్ రౌత్

ముంబై, నవంబర్ 18:: భారత్ జోడో యాత్రలో భాగంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ మాట్లాడుతూ.. వీర్ సావర్కర్ గురించి చేసిన వ్యాఖ్యలపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. శివసేన ఎంపీ సంజయ్ రౌత్ కూడా రాహుల్‌గాంధీ వ్యాఖ్యలను తప్పుపట్టారు. వీర్ సావర్కర్ గురించి రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలు ఆమోదయోగ్యంగా లేవని ఆయన పేర్కొన్నారు.

మహారాష్ట్రలోని కాంగ్రెస్ నాయకులు కూడా వీర్ సావర్కర్ గురించి ఆయన (రాహుల్‌గాంధీ) చేసిన వ్యాఖ్యలను సమ్మతించరని రౌత్ చెప్పారు. బీజేపీ సర్కారు నియంతృత్వ ధోరణిపైన, నిరుద్యోగం, ధరల పెరుగుదల లాంటి అంశాలకు వ్యతిరేకంగా రాహుల్ భారత్ జోడో యాత్ర చేస్తున్నారని, వాటి గురించి మాత్రమే మాట్లాడితే కాంగ్రెస్ పార్టీకి మద్దతు లభిస్తుందని వ్యాఖ్యానించారు.

స్వాతంత్ర్య పోరాటం సందర్భంగా వీర్ సావర్కర్ బ్రిటిషర్లకు సహకరించాడని, గాంధీ, నెహ్రూ, సర్దార్ పటేల్ లాంటి స్వాతంత్ర్య సమరయోధులను ఆయన వెసం చేశాడని రాహుల్‌గాంధీ వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆనాడు బ్రిటిషర్స్‌కు వీర్ సావర్కర్ రాసిన లేఖను కూడా రాహుల్‌గాంధీ మీడియాకు చూపించారు.

ఇఫ్ఫి 53 వర్ణమిశ్రమం- అధికారిక ఫెస్టివల్ కేటలాగ్

న్యూఢిల్లీ, నవంబర్ 18:అందరూ చదివే పుస్తకాలనే నువ్వూ చదువుతుంటే, ఇతరులు ఆలోచించేదానికన్నా నువ్వు ఎక్కువ ఆలోచించలేవు, అంటాడు జపనీస్ రచయిత హరుకీ మురాకమి.ప్రస్తుతం ఇఫ్ఫి (ఐఎఫ్ఎఫ్ఐ) అనే సినిమా వేడుకకు మనం సంసిద్ధమవుతున్న తరుణంలో, మనం అందరూ చూసే సినిమాలే చూస్తే, మనం కూడా ఇతరులకు అనుభవంలోకి వచ్చినదానినే రుచి చూసి, ఆలోచించి జీవించగలం అని మనం అనుకోవలసిన అవసరం ఉంది.

ఫిల్మ్ పెస్టివళ్ళను ప్రత్యేకం చేసే లక్షణాలలో వారు మనకు అందించే కళాత్మక ప్రకాశపు పరిశీలనాత్మక సేకరణను అందించడం ప్రధానమైంది. ప్రస్తుతం 53వ ఎడిషన్ నిర్వహిస్తున్న తరుణంలో, ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా ప్రధాన లక్ష్యాలలో భారతదేశంలోనూ, విదేశాలలోనూ ఉండే ప్రేక్షకుల సమక్షానికి ఉత్తమమైన భారతీయ, అంతర్జాతీయ సినిమాను తీసుకురావడం ఒకటి.

మనం సినిమాల వేడుకను ప్రారంభిస్తున్న నేపథ్యంలో, ఈ వేడుకల వర్ణమిశ్రమాన్ని మీకు అందిస్తున్నాం. భారతీయ సినిమా, అంతర్జాతీయ సినిమా కేటలాగ్‌ను ఒక్క క్షణం పరిశీలించండి.

వ్యక్తిగతంగా గోవాలో జరుగుతున్న ఇఫ్ఫికి హాజరుకానున్నవారు చక్కటివాటిని ఎంచుకుని, ఈ వేడుక కారణంగా స్ఫూర్తి పొందాలన్న ఆకాంక్షకు అనుగుణంగా మీ వేడుకను రూపొందించుకోండి.

నేడు అరుణాచల్ ప్రదేశ్‌ను మరియు ఉత్తర్ప్రదేశ్ ను సందర్శించనున్న ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, నవంబర్ 18:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర 2022 నవంబర్ 19వ తేదీ నాడు అరుణాచల్ ప్రదేశ్ ను మరియు ఉత్తర్ ప్రదేశ్ ను సందర్శించనున్నారు. ఆ రోజు న ఉదయం ఇంచుమించు 9:30 గంటల కు ప్రధాన మంత్రి ఈటానగర్ లో డోనీ పోలో విమానాశ్రయాన్ని ప్రారంభిస్తారు. 600 ఎమ్ డబ్ల్యు సామర్థ్యం కలిగినటువంటి కామెంగ్ జల విద్యుత్తు కేంద్రాన్ని దేశ ప్రజల కు ప్రధాన మంత్రి అంకితం చేయనున్నారు. ప్రధాన మంత్రి ఆ తరువాత ఉత్తర్ ప్రదేశ్ లోని వారాణసి కి చేరుకొని, అక్కడ మధ్యాహ్నం పూట దాదాపు 2 గంటల వేళ లో 'కాశీ తమిళ్ సంగమం' కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు.

అరుణాచల్ ప్రదేశ్ లో ప్రధాన మంత్రి

ఈశాన్య ప్రాంతాల లో సంధానాని కి ఊతాన్ని ఇచ్చే దిశ లో ఒక కీలకమైన మందంజయా అన్నట్లు గా, అరుణాచల్ ప్రదేశ్ లోని ఈటానగర్ లో ఒకటో గ్రీన్ ఫీల్డ్ ఎయర్ పోర్ట్ – 'డోనీ పోలో విమానాశ్రయం' – ను ప్రధాన మంత్రి ప్రారంభించనున్నారు. ఈ విమానాశ్రయానికి పెట్టిన పేరు అరుణాచల్ ప్రదేశ్ యొక్క సాంప్రదాయిక మరియు సమృద్ధ సాంస్కృతిక వారసత్వాని కి అద్దం పడుతుంది. అంతేకాకుండా, చిరకాలం గా సూర్య ('డోనీ') చంద్రు ('పోలో')లకు ఈ రాష్ట్రం కట్టబెడుతున్న పూజనీయత ను కూడా ఇది సంకేతిస్తున్నది.

అరుణాచల్ ప్రదేశ్ లో ఏర్పాటైన ఒకటో గ్రీన్ ఫీల్డ్ ఎయర్ పోర్ట్ ఇది. దీనిని 690 ఎకరాల కు పైగా విస్తీర్ణం లో 640 కోట్ల రూపాయల కు పైగా వ్యయం తో అభివృద్ధి పరచడమైంది. 2300 మీటర్ ల రన్ వే తో కూడిన ఈ విమానాశ్రయం అన్ని రుతువుల లో కార్యకలాపాల నిర్వహణ కు తగినది గా రూపుదిద్దుకొంది. ఈ విమానాశ్రయం యొక్క టర్మినల్ ను ఒక ఆధునిక భవనం గా తీర్చిదిద్దడమైంది. ఇది శక్తి ని ఆదా చేయడాన్ని, నవీకరణ యోగ్య శక్తి ని మరియు వనరుల పునర్ వినియోగాన్ని ప్రోత్సహిస్తుంది.

ఈటానగర్ లో కొత్తగా విమానాశ్రయాన్ని అభివృద్ధి పరచడం అనేది ఆ ప్రాంతం లో సంధానాన్ని మెరుగు పరచడం ఒక్కటే కాకుండా వ్యాపారం మరియు పర్యటన ల వికాసానికి ఒక ఉత్ప్రేరకం వలె కూడాను పని చేయనుంది. తద్వారా ఈ విమానాశ్రయం ఆ ప్రాంతం ఆర్థిక అభివృద్ధి కి దన్ను లభిస్తుంది.

ఈ కార్యక్రమం లో భాగం గా ప్రధాన మంత్రి 600 ఎమ్ డబ్ల్యు సామర్థ్యం కలిగినటువంటి కామెంగ్ జల విద్యుత్తు కేంద్రాన్ని సైతం దేశ ప్రజల కు అంకితం చేయనున్నారు. 8450 కోట్ల రూపాయల కు పైగా వ్యయం తో అభివృద్ధి పరచినటువంటి ఈ జల విద్యుత్తు కేంద్రం అరుణాచల్ ప్రదేశ్ లోని పశ్చిమ కామెంగ్ జిల్లా లో 80 కి పైగా కిలో మీటర్ ల ప్రాంతం లో విస్తరించి ఉంది. ఈ ప్రాజెక్టు అరుణాచల్ ప్రదేశ్ కు అవసరానికి మించి విద్యుత్తు కలిగి ఉండే రాష్ట్రం గా నిలబెట్టగలగడం తో పాటు గా గ్రిడ్ స్థిరత్వం మరియు ఏకీకరణ ల పరం గా చూసినప్పుడు జాతీయ గ్రిడ్ కు కూడా మేలు చేయగలదు. ఈ ప్రాజెక్టు కాలుష్యానికి తావు ఇవ్వనటువంటి శక్తి ని అందుకోవాలన్న దేశం యొక్క నిబద్ధత ను నెరవేర్చే దిశ లో ప్రముఖమైనటువంటి తోడ్పాటు ను ఇవ్వగలదు.

వారాణసీ లో ప్రధాన మంత్రి

ప్రధాన మంత్రి యొక్క దార్శనికత ద్వారా మార్గదర్శనాన్ని స్వీకరించి, 'ఏక్ భారత్–శ్రేష్ఠ్ భారత్' భావన ను ప్రోత్సహించాలి అనేది ప్రభుత్వం ప్రధానం గా శ్రద్ధ వహిస్తున్న రంగాల లో ఒకటి గా ఉంది. ఈ దృష్టి కోణాన్ని ప్రతిబింబిస్తోందా అన్నట్లుగా ఒక నెల రోజుల పాటు సాగే 'కాశి తమిళ్ సంగమం' కార్యక్రమాన్ని కాశీ (వారాణసీ) లో ఏర్పాటు చేయడం జరుగుతున్నది. మరి ఈ కార్యక్రమాన్ని నవంబర్ 19వ తేదీ నాడు ప్రధాన మంత్రి ప్రారంభించనున్నారు.

కాశీ కి మరియు తమిళ నాడు కు మధ్య చిరకాలం గా ఉన్నటువంటి సంబంధాల ను ఒక వేడుక గా జరుపుకోవడం, ఆ సంబంధాల ను మరోమారు ధ్రువీకరించడం తో పాటు గా ఆ సంబంధాల ను తిరిగి అన్వేషించడం అనేవి ఈ కార్యక్రమం యొక్క లక్ష్యాల లో భాగం గా ఉన్నాయి. దేశం లో అత్యంత ప్రాముఖ్యమైనటువంటి మరియు అతి పురాతనమైనటువంటి బోధన కేంద్రాలు గా కాశి, ఇంకా తమిళ నాడు లు ప్రసిద్ధి చెందాయి. ఈ కార్యక్రమం ఈ రెండు ప్రాంతాల కు చెందిన పండితులు, విద్యార్థులు, తత్త్వవేత్తలు, వ్యాపారులు, చేతివృత్తుల సంబంధి శ్రమికులు, కళాకారులు వంటి వారు సహా జీవనం లోని అన్ని రంగాల కు చెందిన వ్యక్తుల కు ఒక చోట గుమికూడేందుకు, వారి యొక్క జ్ఞానాన్ని పరస్పరం వెల్లడించేందుకు, వారి సంస్కృతి, వారి ఉత్తమ అభ్యాసాలు పరస్పరం అనుభవం లోకి తెచ్చుకొనేందుకు ఒక అవకాశాన్ని ఇవ్వాలి అనేది ఈ కార్యక్రమం యొక్క ధ్యేయం గా ఉంది. తమిళ నాడు నుండి 2500 మంది కి పైగా ప్రతినిధులు కాశీ కి తరలి రానున్నారు. వారు తాము చేస్తున్నటువంటి వ్యాపారాలనే, అనుసరిస్తున్నటువంటి వృత్తులనే మరియు అవే అభిరుచులు కలిగినటువంటి స్థానికుల తో కలసి మాటామంతీ జరపడం కోసం చర్చాసభలు, స్థలాల యాత్రలు వగైరాల లో పాలుపంచుకోనున్నారు. రెండు ప్రాంతాల కు చెందిన చేనేత లు, హస్త కళలు, 'ఒక జిల్లా– ఒక ఉత్పాదన' (ఒడిఒపి), పుస్తకాలు, డాక్యుమెంటరీ లు, వంటకాలు, కళా రూపాలు, చరిత్ర, పర్యటన స్థలాలు మొదలైన అంశాల తో నెల రోజుల పాటు ఒక ప్రదర్శన ను కూడా కాశీ లో నిర్వహించడం జరుగుతుంది.

ఈ ప్రయాస జాతీయ విద్య విధానం (ఎన్ఇపి) 2020 యొక్క జ్ఞానం సంబంధి ఆధునిక ప్రణాళికల తో పాటు గా భారతీయ జ్ఞాన ప్రణాళికల తాలూకు సంపద ను ఏకీకృతం చేయడం అనే అంశాని కి ప్రాముఖ్యాన్ని ఇవ్వాలన్న దానికి అనుగుణం గా ఉంది. ఈ కార్యక్రమం అమలు కు ఐఐటి మద్రాసు మరియు బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం (బిహెచ్ యు) లు నడుం కట్టాయి.

కంటెంట్ విషయంలో మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ పరిశ్రమ స్వయం నియంత్రణలు రూపొందించుకోవాలని శ్రీ పీయూష్ గోయెల్ పిలుపు

న్యూఢిల్లీ, నవంబర్ 18:కంటెంట్ విషయంలో మీడియా, ఎంటర్ టైన్ మెంట్ రంగానికి కనీసం ఏదో ఒక స్థాయి స్వయం నియంత్రణ పాటించాలని కేంద్ర వాణిజ్య–పరిశ్రమలు; వినియోగదారుల వ్యవహారాలు; ఆహారం–ప్రభుత్వ పంపిణీ వ్యవస్థ; టెక్స్ టైల్స్ శాఖల మంత్రి శ్రీ పీయూష్ గోయెల్ పిలుపు ఇచ్చారు. న్యూఢిల్లీలో జరిగిన సిఐఐ 11వ బిగ్ పిక్చర్ సమ్మేళనం ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడారు.

"ఒక పక్క మనం భారతీయ సంస్కృతి, వారసత్వం, సమున్నత సాంప్రదాయాలు, మన కుటుంబ వ్యవస్థ విలువలు గురించి మాట్లాడుతూనే ఉంటే మరోపక్క భారతీయ సాంస్కృతిక నియమావళికి అతీతమైన కార్యక్రమాలు మన టెలివిజన్, ఒటిటి విభాగాల్లో ప్రసారం కావడం చూస్తున్నాం" అని మంత్రి అన్నారు.

కంటెంట్ ను ఆధునికంగాను, అందరి దృష్టిని ఆకర్షించే రీతిలోను, వినోదాత్మకంగాను అందించడం హర్షణీయమే అయినా భారతీయ కుటుంబ వ్యవస్థ, భారతీయ సంస్కృతి ఆమోదించగల విధంగా హుందాగా అందించే అంశంపై పరిశ్రమ పెద్దలు దృష్టి సారించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమాల ద్వారా అందించే సందేశం ఏదీ భారతదేశ వాస్తవ పరిస్థితులతో అనుసంధానం కోల్పోకుండా ఉండేలా చూడాలని ఆయన అభిప్రాయపడ్డారు.

గేమింగ్ వంటి వినూత్నమైన వినోద సాధనంలో ఏ రకమైన బెట్టింగ్ వేదికలు, ఇతర అంశాలు వినియోగించుకునేందుకు యువతను అనుమతించగలం అనే విషయంలో పరిశ్రమ ఆత్మావలోకనం చేసుకోవాలని మంత్రి పిలుపు ఇచ్చారు. ఈ కొత్త రకం వినోద విభాగాలు మన సంస్కృతిని దెబ్బ తీయకుండా ఉండేలా సమతూకం పాటించాల్సిన అవసరం ఉన్నదని ఆయన నొక్కి చెప్పారు.

మీడియా, ఎంటర్ టైన్ మెంట్ విభాగం భారతదేశానికి అద్భుత అవకాశాలు అందిస్తోందంటూ మొత్తం పరిశ్రమ, దానికి సంబంధించిన విభాగాలు, అందులో పని చేసే వారు ఒక్కటై ఆలోచనాత్మకంగా వ్యవహరించి తమ మధ్య గల బలాబలాలను సమీకరించుకున్నప్పుడే ఆ సామర్థ్యం పూర్తిగా వినియోగించుకోవడం సాధ్యమవుతుందని శ్రీ గోయెల్ అన్నారు. మహమ్మారి విస్తరించి కల్లోలం సృష్టించిన కాలంలోవిశ్వసనీయం, నాణ్యమైన వార్తాంశాలు, వినోదాంశాలు అందిస్తూ పౌరులందరినీ అనుసంధానత కలిగి ఉండేలా, సమాచారం వారికి సకాలంలో అందేలా, వినోదం పొందేలా చేయడం కోసం పరిశ్రమ చేసిన కృషిని ఆయన ప్రశంసించారు.

మీడియా, ఎంటర్ టైన్ మెంట్ రంగం మంచి వృద్ధి అవకాశాలు గల రంగమని మంత్రి అభిప్రాయపడ్డారు. పరిశ్రమ అద్భుతమైన, వేగవంతమైన వృద్ధిని సాధిస్తున్నదంటూ మరింత భారీ లక్ష్యాలు సాధించడంపై దృష్టి సారించాలని పిలుపు ఇచ్చారు. అద్భుతమైన డిజిటల్ అనుసంధానత, సాంకేతికంగా నిపుణులైన యువతీ యువకులు ఈ రంగానికి అపారమైన వనరు అని ప్రశంసిస్తూ 5జి రాకతో అనుసంధానత మరింత పెరుగుతుందన్నారు. మీడియా, ఎంటర్ టైన్ మెంట్ పరిశ్రమకు భారతదేశం అతి పెద్ద మార్కెట్ అని పేర్కొంటూ ఈ రంగం దిశను మార్చగల స్థాయికి చేరేందుకు మనం ఇంకా ఎంతో దూరం ప్రయాణించాల్సి ఉన్నదని ఆయన చెప్పారు. పరిశ్రమను మరింత విస్తరించేందుకు, విస్తరణ ప్రయోజనాలు అందుకునేందుకు సాంప్రదాయిక ఆలోచనా ధోరణికి అతీతమైన కొత్త ఆలోచనలు చేయాలని ఆయన పిలుపు ఇచ్చారు.

మన న్యాయ విభాగాన్ని కూడా మరింత పోటీ సామర్థ్యం గలదిగా తీర్చిదిద్దాలని శ్రీ గోయెల్ అభిప్రాయపడ్డారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ సూచిస్తున్న విధంగా మనం వలసవాద కాలం నాటి ఆలోచనా ధోరణుల నుంచి బయటపడి కాలం చెల్లిపోయిన చట్టాలను తొలగించాలని ఆయన అభిప్రాయపడ్డారు. మీడియా పరిశ్రమ వాస్తవ వృద్ధికి దోహదపడుతూ రోజువారీ కార్యకలాపాలు స రళతరం చేయగల చట్టాల రూపకల్పన విషయంలో మీడియా పరిశ్రమతో చర్చిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

దేశంలో షూటింగ్ లకు సింగిల్ విండో విధానం ద్వారా అనుమతులు మంజూరు చేసే అంశం సహా వివిధ అంశాల్లో సరళతరమైన వాతావరణ కల్పనకు కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ప్రపంచంలోని అన్ని దేశాలకు చెందిన కంపెనీలలు భారత మీడియా రంగంలో పెట్టుబడులు పెట్టడానికి అనుమతిస్తూ ఎఫ్ డిఐ నిబంధనలు ఇప్పటికే సరళం చేసిన విషయం ఆయన గుర్తు చేశారు. భారతదేశంలో సృజనాత్మకత చేసేందుకు వీలుగా అంతర్జాతీయ కళాకారులకు ఎర్ర తివాచీ వేసే దిశగా ప్రయత్నాలన్నీ సాగాలని ఆయన అన్నారు.

ఏవి అత్యంత విలువైన అంశాలు గుర్తించేందుకు కృషి చేయాలని ఆయన పరిశ్రమకు పిలుపు ఇచ్చారు. మరింత తక్కువ వ్యయాలతో భారతదేశంలో కంటెంట్ తయారుచేసేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రపంచానికి కంటెంట్ సృష్టికర్తల కేంద్రం కాగల సామర్థ్యం భారతదేశానికి ఉన్నదన్నారు. "ప్రపంచానికి కావలసిన కంటెంట్ ను భారతదేశంలో తయారుచేయండి" అని పరిశ్రమకు పిలుపు ఇచ్చారు.

మన వినోద సాధనాలను ప్రపంచ స్థాయికి తీసుకువెళ్లాల్సిన బాధ్యత ఉన్నదని నొక్కి చెబుతూ విజువల్ ఎఫెక్ట్స్, యానిమేషన్ మరింత మెరుగుపరిచే కొత్త సాంకేతిక పరిజ్ఞానాలు, పరికరాలు దేశంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉన్నదన్నారు. కథలు చెప్పడంలో నవ్యత బాట పట్టాల్సిన అవసరం ఉన్నదంటూ భారతదేశం చరిత్ర, సంస్కృతి, సాంప్రదాయాల నుంచి స్ఫూర్తిపొంది వాటిని ప్రపంచ యవనిక పైకి తీసుకెళ్లాలని మంత్రి సూచించారు. ఎంటర్ టైన్ పరిశ్రమకు ఉపాధి కల్పన సామర్థ్యాలు కూడా ఉన్నాయంటూ నైపుణ్యాల వృద్ధి, విద్యా కోర్సుల రూపకల్పనకు కృషి చేయాలని పిలుపు ఇచ్చారు. ఈ రంగంలో పని చేసే వారు విజయగాథలో భాగస్వాములు కావాలంటే చక్కని వేతనాలు, సామాజిక భద్రత, ఆరోగ్య సంరక్షణ వసతులు కల్పించాల్సిన అవసరం ఉన్నదని ఆయన నొక్కి చెప్పారు.

వీలైనంత వరకు ఈ రంగంలోని వారు ప్రభుత్వంపై ఆధారపడకుండా స్వతంత్రంగా కృషి చేసేందుకు ప్రయత్నించాలంటూ వారికి అన్ని విధాల మద్దతు ఇవ్వడానికి, ఈ రంగం మరింత ఉత్తమమైన పనితీరు ప్రదర్శించేందుకు తగు ప్రోత్సాహం కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని మంత్రి హామీ ఇచ్చారు. "ఈ రంగం అభివృద్ధి కోసం ప్రైవేటు రంగం, ప్రభుత్వం భాగస్వామ్య స్ఫూర్తితో పని చేయాలి" అన్నారు. భారత ప్రతిభాశక్తిని సంపూర్ణంగా వినియోగించుకునేందుకు, తద్వారా మన పోటీ సామర్థ్యం, నాణ్యత మెరుగుపరిచి ప్రపంచ మార్కెట్ అవకాశాలు అందిపుచ్చుకునేందుకు పరిశ్రమ కృషి చేయాలని మంత్రి సూచించారు.

బ్రాడ్ కాస్టింగ్ పై సిఐఐ రూపొందించిన రెండు నివేదికలను మంత్రి విడుదల చేశారు. కేంద్రసమాచార, ప్రసారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ అపూర్వచంద్ర, ఇతర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తున్న మోడీ.. వినోద్ కుమార్

కరీంనగర్, నవంబర్ 18:కార్పొరేట్ సంస్థలకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కొమ్ముకాస్తున్నారని రాష్ట్ర ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్షులు వినోద్ కుమార్ ఆరోపించారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పద్మనాయక కల్యాణ మండపంలో నిర్వహించిన తెరాస కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ? ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టడమే ధ్యేయంగా మోడీ పనిచేస్తున్నారన్నారు. గులాబీ జెండా నీడలో అభివృద్ధి సాధ్యమని, రాజకీయ ప్రత్యర్థులపై యుద్ధం కొనసాగించాలన్నారు. అసత్య ప్రచారాలను ధీటుగా ఎదుర్కోవాలని, కాంగ్రెస్, బీజేపీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక తీరును ప్రజలు ఎండగట్టాలన్నారు.

మోడీ ప్రభుత్వం ప్రైవేటు సంస్థలకు కొమ్ము కాస్తుందని, ఎల్ఐసి వంటి సంస్థలను అమ్మాలని చూస్తుందన్నారు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం గతంలోనే జరిగిందని కేవలం రాజకీయ వేదిక కోసం బీజేపీ దాన్ని వాడుకుందన్నారు. బీజేపీ యువతను పక్కదారి పట్టించే రెచ్చగొట్టి ప్రసంగాలు చేస్తుందన్నారు. కేంద్రంలోని బీజేపీ చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రతి గ్రామంలో యువత నిలదీయాలన్నారు.

ఓడిపోతారని తెలిసే ప్రాంతాల మధ్య జగన్ చిచ్చు పెడుతున్నారు: చంద్రబాబు

అమరావతి: నవంబర్ 18:ఓడిపోతారని తెలిసే జగన్ ప్రాంతాల మధ్య చిచ్చు పెడుతున్నారని టీడీపీ అధినేత చంద్రబాబు విమర్శించారు. కర్నూలు జిల్లాలోని తెదేపా కార్యాలయం వద్ద ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. కర్నూలులో తెదేపా కార్యాలయం వద్ద ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన చంద్రబాబు పలు సంచలన వ్యాఖ్యలు చేశారు.

పోలీసులు యూనిఫాం తీసేయండని సూచించారు. ఎస్పీ ఎవరిని కాపాడుతున్నారు.. ఐపీఎస్ ఎందుకు చదివినట్లు అని ప్రశ్నించారు. కుప్పంలో తెదేపా ఆఫీసు జోలికి వస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. కర్నూలులో బెంచ్ పెట్టాలని తనే చెప్పినట్లు తెలిపారు. ఓడిపోతారని తెలిసే జగన్ ప్రాంతాల మధ్య చిచ్చు పెడుతున్నారని విమర్శించారు. పేటీఎం బ్యాచ్‌కు బిర్యానీ ప్యాకెట్ ఇచ్చి రెచ్చగొట్టి పంపారని.. ఈ రాత్రికి ఇక్కడే ఉంటా.. మీ సంగతి చూస్తా అని హెచ్చరించారు. రాజకీయ రౌడీలను అణచివేయడం తనకు కష్టం కాదని తెలిపారు. ఆడబిడ్డల పట్ల ఇష్టానుసారం ప్రవర్తిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చిరంచారు. ధర్మాన్ని కాపాడేందుకు అందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

కర్నూలు జిల్లాలో గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రజలు తనని ఆదరించారని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంలో ఇసుక, మద్యం, మైనింగ్ మాఫియా నడుస్తోందని.. వైకాపా నాయకులంతా మాఫియాగా మారారని విమర్శించారు. రాష్ట్రానికి ఎన్ని రాజధానులు కావాలి? ఒకటి సరిపోదా? అని ప్రశ్నించారు. 50 ఫెడరేషన్లు పెట్టి ఛైర్మన్లను పెట్టారు కానీ.. వారికి జీతాల్లేవు.. కుర్చీలు లేవని మండిపడ్డారు. ఏ2 విశాఖను దోచేస్తున్నారన్న బాబు.. 50 ఎకరాలు బలవంతంగా లాక్కున్నారని ఆరోపించారు. రేపటి నుంచి కార్యకర్తలు బాగా పనిచేయాలని.. ఎప్పుడు ఎన్న

47వ ఐసిక్యూసిసి -2022లో గోల్డ్ అవార్డును గెలుచుకున్న ఎన్‌టిపిసి బృందం

న్యూఢిల్లీ, నవంబర్ 18:ఐసిక్యూసిసి -2022 ఇతివృత్తం బిల్ట్ బ్యాక్ బెటర్ త్రూ క్వాలిటీ ఎఫర్ట్స్ (గుణాత్మక కృషి ద్వారా మెరుగ్గా తిరిగి నిర్మాణం)

ఎన్‌టిపిసి బృందానికి ఫ్రీక్వెంట్ చోకింగ్ ఆఫ్ కలెక్టింగ్ ట్యాంక్స్ ఆఫ్ ఎహెచ్‌పి- ఎఎ (ఎహెచ్‌పి- ఎఎ సేకరణ ట్యాంకులలో తరచుగా అడ్డంకులు) అన్న అంశాన్ని ఇచ్చారు.

ఇమేజ్: గోల్డ్ అవార్డును అందుకున్న ఐసిక్యూసిసి-2022లో ఎన్‌టిపిసి క్యూసిసి అభ్యుదయ.

ఉంచహార్ అభ్యుదయ నుంచి వచ్చిన ఎన్‌టిపిసి క్యూసి బృందం 47వ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ ఆన్ క్వాలిటీ కంట్రోల్ సర్కిల్ (గుణ నియంత్రణ సర్కిల్‌పై 47వ అంతర్జాతీయ సదస్సు)లో గోల్డ్ అవార్డును దక్కించుకుంది. ఈ సదస్సును 15 నుంచి 18 నవంబర్ వరకు జకార్తాలో నిర్వహిస్తున్నారు. ఐసిక్యూసిసి-2022 ఇతివృత్తం- గుణాత్మక కృషి ద్వారా మెరుగ్గా నిర్మాణం. ఎన్‌టిపిసి క్యూసి బృందం ఫ్రీక్వెంట్ చోకింగ్ ఆఫ్ కలెక్టింగ్ ట్యాంక్స్ ఆఫ్ ఎహెచ్‌పి- ఎఎ (ఎహెచ్‌పి- ఎఎ సేకరణ ట్యాంకులలో తరచుగా అడ్డంకులు) అన్న అంశంపై ప్రెజెంటేషన్ ఇచ్చింది.

క్యూసి బృంద సభ్యులు- శ్రీరెయాజ్ అహమద్ (ఫెసిలిటేటర్ / సంధాత), శ్రీ మహేష్ చంద్ర, శ్రీ వీరేంద్ర కుమార్ యాదవ్, శ్రీ లక్ష్మీకాంత్ లు తమకు ఇచ్చిన సమస్యకు ప్రత్యేకమైన, ఆచరణీయమైన, నాణ్యమైన పరిష్కారాలను అందించేందుకు అవిశ్రాంతంగా పని చేశారు.

మార్చి 2022లో జరిగిన ప్రపంచ హెచ్‌ఆర్‌డి కాంగ్రెస్ 30వ సెషన్‌లో ఎన్‌టిపిసి ని డ్రీమ్ ఎంప్లాయర్ ఆఫ్ ద ఇయర్ గా ప్రకటించారు.అసోసియేషన్ ఫర్ టాలెంట్ డెవలప్‌మెంట్ (ఎటిడి) 2022కు గాను ఎటిడి ఉత్తమ అవార్డు విజేతగా ఎన్‌టిపిసిని ఎంపిక చేసినప్పుడే భవిష్యత్తు సవాళ్ళకు సంసిద్ధంగా ఉండే కార్మికశక్తిని సృష్టించేందుకు ఎన్‌టిపిసి చేస్తున్న కృషికి గుర్తింపు వచ్చింది. ఎన్‌టిపిసిలో కార్మిక పద్ధతులు ప్రపంచంలోని అత్యుత్తమ కంపెనీలకు సమానంగా ఉన్నాయని ఈ అవార్డులు, గుర్తింపులు రూఢి చేస్తున్నాయి.

పశ్చిమ బంగాల్‌లోని రాయ్‌గంజ్‌లో రూ.1082 కోట్ల విలువైన 2 ఎన్‌హెచ్ ప్రాజెక్టులను ప్రారంభించిన శ్రీ నితిన్ గడ్కరీ

న్యూఢిల్లీ, నవంబర్ 18:పశ్చిమ బంగాల్‌లోని రాయ్‌గంజ్‌లో రూ.1082 కోట్ల విలువైన 2 జాతీయ రహదారి ప్రాజెక్టులను కేంద్ర రోడ్డు రవాణా ఉ జాతీయ రహదారుల శాఖ మంత్రి శ్రీ నితిన్ గడ్కరీ ప్రారంభించారు.

ఈ సందర్భంగా శ్రీ గడ్కరీ మాట్లాడుతూ, "దల్ఖోలా (ఎన్‌హెచ్-34) ప్రజల 60 ఏళ్ల డిమాండ్‌ను నెరవేర్చాం. రూ.120 కోట్లతో 4 వరుసల్లో నిర్మించిన ఈ 5 కి.మీ. బైపాస్ రోడ్డు దల్ఖోలా పట్టణంలో వాహన రద్దీ సమస్యను పరిష్కరిస్తుంది. బైపాస్ ఉ ఆర్‌వోబీ నిర్మాణం కారణంగా సిలిగురి నుంచి కోల్‌కతాకు ప్రయాణ సమయం రెండు గంటలు తగ్గుతుంది. రహదారి విస్తరణ వల్ల బంగ్లాదేశ్, భూటాన్, నేపాల్ సరిహద్దు ప్రాంతాల వెంబడి కూడా ప్రజల కదలికలు మెరుగు పడతాయి" అని చెప్పారు.

రూ.962 కోట్ల వ్యయంతో రాణిగంజ్ నుంచి దల్ఖోలా వరకు నిర్మించిన 4 వరుసల రహదారి వల్ల పశ్చిమ మిడ్నాపూర్ - బంగ్లాదేశ్ సరిహద్దుల మధ్య అనుసంధానత మెరుగు పడిందని మంత్రి వివరించారు. బంగాల్ ఉ ఈశాన్య ప్రాంతం మధ్య అనుసంధానతను కూడా ఈ రహదారి విస్తరణ పెంచుతుందని వెల్లడించారు.

స్వైపింగ్ మిషన్ల వద్ద స్వైప్ లేకుండానే గ్రాసరీ షాపుల్లో షాపింగ్

హైదరాబాద్ నవంబర్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్);అన్‌లైన్ పేమెంట్లను మరింతగా ప్రోత్సహించేందుకు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్పీసీఐ) సానుకూల నిర్ణయం తీసుకున్నది. ఇటీవలే ప్రారంభించిన కొత్త ఫీచర్‌ను రూపే క్రెడిట్ కార్డులతో భీమ్ యూపీఐ యాప్‌తో లింక్ చేయనున్నది. భీమ్ యూపీఐ యాప్‌తో లింక్ చేస్తే.. రోజువారీగా గ్రాసరీ షాపుల్లో షాపింగ్‌కు వెళ్లినప్పుడు బిల్లుల చెల్లింపునకు క్రెడిట్ కార్డులను స్వైపింగ్ మిషన్ల వద్ద స్వైప్ చేయాల్సిన అవసరం లేదు.భీం యూపీఐపై రూపే క్రెడిట్ కార్డును లింక్ చేస్తే స్మార్ట్ ఫోన్‌లో యూపీఐ అకౌంట్ గల ఖాతాదారులు తమ కొనుగోళ్ల కోసం తమ మర్చంట్ షాప్స్‌లో క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే సరిపోతుంది. రోజురోజుకు దేశంలో క్రెడిట్ కార్డుల వాడకం 30 శాతం పెరుగుతున్నది.పీవోఎస్ యంత్రాల వద్ద క్రెడిట్ కార్డుల వాడకాన్ని ప్రోత్సహించేందుకే.. యూపీఐపై రూపే క్రెడిట్ కార్డును ఎన్పీసీఐ ప్రవేశ పెట్టిందని ఫిన్‌టెక్ సంస్థ మైండ్ గేట్ సొల్యూషన్స్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ లలిత్ చౌదరి చెప్పారు. యూపీఐ యాప్‌తో రూపే క్రెడిట్ కార్డ్ లింక్ చేయడం వల్ల రోజువారీగా స్టోర్ల వద్దకు క్రెడిట్ కార్డు తీసుకెళ్లాల్సిన అవసరం లేదు. క్రెడిట్ కార్డ్ పోగొట్టుకునే సమస్య తలెత్తదు.

స్కిమింగ్‌కు తావు ఉండదు.సెలెక్టెడ్ బ్యాంకుల్లో మాత్రమే భీమ్ యాప్ ద్వారా రూపె క్రెడిట్ కార్డు వాడకాన్ని ఆర్బీఐ అనుమతి ఇస్తున్నది. పంజాబ్ నేషనల్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ బ్యాంక్ ఖాతాదారులకు మాత్రమే తొలుత భీం యాప్‌తో రూపె క్రెడిట్ కార్డు వాడకాన్ని ఆర్బీఐ అనుమతి ఇస్తున్నది. ఈ మేరకు గత సెప్టెంబర్ 20న ఎన్పీసీఐ సర్క్యులర్ జారీ చేసింది.సేవింగ్స్ అకౌంట్‌తోపాటు జారీ చేసే డెబిట్ కార్డు మాదిరిగానే రూపె క్రెడిట్ కార్డును యూపీఐ యాప్‌తో లింక్ చేయొచ్చు. యూజర్లు తమ స్మార్ట్ ఫోన్‌లో భీమ్ యాప్ ఇన్‌స్టల్ చేసుకోవాలి. ఆ యాప్‌లోకి వెళ్లి 'యాడ్ క్రెడిట్ కార్డు' ఆప్షన్ క్లిక్ చేయాలి. మీకు రూపె క్రెడిట్ కార్డు జారీ చేసిన బ్యాంకు పేరు ఎంపిక చేసుకోవాలి.తదుపరి దశలో యూపీఐ యాప్‌లో రూపె క్రెడిట్ కార్డు డిస్‌ప్లే అవుతుంది. యూజర్ దాన్ని ఎంపిక చేయాల్సి ఉంటుంది. అటుపై రూపె క్రెడిట్ కార్డుపై గల సిక్స్ డిజిట్స్, వ్యాలిడిటీ వివరాలు నమోదు చేయాలి. దీంతో కస్టమర్‌కు ఎస్ఎంఎస్‌గా వచ్చే ఓటీపీని నమోదు చేయాలి. చివరిగా న్యూ యూపీఐ పిన్ తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలి. ఈ ప్రక్రియ పూర్తయితే యూపీఐ యాప్‌తో రూపె క్రెడిట్ కార్డు లింక్ అవుతుంది.యూపీఐపై రూపె క్రెడిట్ కార్డుతో చెల్లించాలనుకునే కస్టమర్లు షాప్ లేదా మర్చంట్ క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి ఎంపిక చేసిన రూపె క్రెడిట్ కార్డుతో డెబిట్ ఆప్షన్ సెలెక్ట్ చేయాలి. చెల్లింపులకు తప్పనిసరిగా యూపీఐ పిన్ నమోదు చేయాల్సి ఉంటుంది. కస్టమర్లు బ్యాంకు జారీ చేసిన క్రెడిట్ కార్డుతో అనుసంధానించిన మొబైల్ ఫోన్ నంబర్‌నే యూపీఐ పిన్‌తో లింక్ చేయాల్సి ఉంటుంది.

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగిన 5వ నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ (ఎన్ఐఐఎఫ్) గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం

న్యూఢిల్లీ, నవంబర్ 18:కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన నిన్న(2002 నవంబర్ 17) రాత్రి 5వ నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ (ఎన్ఐఐఎఫ్) గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం జరిగింది.

పెట్టుబడిదారులు విశ్వాసం చూపించడంతో నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ (ఎన్ఐఐఎఫ్) విశ్వసనీయమైన పెట్టుబడి వేదికగా అభివృద్ధి చెందిందని గవర్నింగ్ కౌన్సిల్ అభిప్రాయపడింది. ఎన్ఐఐఎఫ్ నిధుల్లో జాతీయ, అంతర్జాతీయ గుర్తింపు పొందిన పెట్టుబడిదారుల తో సహా భారత ప్రభుత్వం కూడా పెట్టుబడి పెట్టింది.

భారత ప్రభుత్వం, జపాన్ దేశానికి చెందిన జపాన్ బ్యాంక్ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ (జేబీఐసీ) ల మధ్య కుదిరిన అవగాహన ఒప్పందం ద్వారా మొదటి ద్వైపాక్షిక నిధి "ఇండియా జపాన్ ఫండ్" ఏర్పాటయింది. 2022 నవంబర్ 2న రెండు దేశాలు ఒప్పందంపై సంతకాలు చేశాయి.జపాన్ బ్యాంక్ ఫర్ ఇంటర్నేషనల్ డెవలఎంట్ తో భారత ప్రభుత్వం కుదుర్చుకున్న అవగాహన ఒప్పందానికి నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ (ఎన్ఐఐఎఫ్) గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం ఆమోదం తెలిపింది. ఎన్ఐఐఎఫ్ మెజారిటీ వాటా కలిగిన రెండు ఇన్‌ఫ్రా నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు (ఎన్ బీ ఎఫ్ సీ), ఏర్పాటు కావడంతో మొండి బకాయిలు లేకుండా 3 సంవత్సరాల కాలంలో 4,200 కోట్ల నుంచి 26,000 కోట్లకు చేరిన ఉమ్మడి రుణ పరపతి సౌకర్యం కల్పించడం పట్ల సమావేశం సంతృప్తి వ్యక్తం చేసింది.

పెట్టుబడులకు అవకాశం ఉన్న వీవీవీ ప్రాజెక్టులను గుర్తించి, పెట్టుబడుల సమీకరణపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సలహాలు, సూచనలు అందించేందుకు సలహా కార్యకలాపాలు ప్రారంభించాలని ఎన్ఐఐఎఫ్ కి గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం సూచించింది. ఇప్పటివరకు పూర్తి చేసిన కార్యక్రమాలను ఆధారంగా చేసుకుని భారతదేశంలో పెట్టుబడులు పెట్టడానికి గల అవకాశాలను ఎన్ఐఐఎఫ్ పరిశీలించాలని శ్రీమతి నిర్మలా సీతారామన్ సూచించారు. భారతదేశంలో పెట్టుబడులు పెట్టడానికి ఉత్సాహం చూపిస్తున్న పెట్టుబడిదారులతో ఎన్ఐఐఎఫ్ చర్చలు జరపాలని ఆమె సలహా ఇచ్చారు.

మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం అమలు జరుగుతున్న పీఎం గతిశక్తి, జాతీయ మౌలిక సదుపాయాల నడవాలో పెట్టుబడులు పెట్టడానికి గల అవకాశాలపై ఎన్ఐఐఎఫ్ దృష్టి సారించాలని ఆర్థిక మంత్రి సూచించారు. ఈ రంగాల్లో అమలు చేస్తున్న గ్రీన్‌ఫీల్డ్ మరియు బ్రౌన్‌ఫీల్డ్ పెట్టుబడి ప్రాజెక్టుల్లో పెట్టుబడి పెట్టడానికి అవకాశం ఉందని మంత్రి వివరించారు. ఈ రంగాల్లో వాణిజ్య పెట్టుబడులు ఆకర్షించడానికి అవకాశం ఉందని శ్రీమతి సీతారామన్ తెలిపారు.

గత కొన్ని సంవత్సరాల కాలంలో ఎన్ఐఐఎఫ్ సాధించిన ప్రగతి, పెట్టుబడుల రంగంలో గుర్తించిన అంశాలను గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం చర్చించింది. ప్రస్తుతం మాస్టర్ ఫండ్, ఫండ్ ఆఫ్ ఫండ్స్ (ఈనీఈ), మరియు వ్యూహాత్మక అవకాశాల నిధి (ఎనీఈ) పేరిట ఎన్ఐఐఎఫ్ మూడు ఫండ్‌లను నిర్వహిస్తున్నది. ఈ మూడు ఫండ్‌ల తాజా స్థితిని గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం సమీక్షించింది. నిధుల సమీకరణ,పెడుతున్న పెట్టుబడుల వివరాలను సమావేశం పరిశీలించింది. రేవులు, రవాణా, పునరుత్పాదక ఇంధనం మరియు డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి రంగాలలో ప్రస్తుతం ఎన్ఐఐఎఫ్ పెట్టుబడులు పెడుతున్నది. వీటికి అదనంగా వ్యర్థాల నిర్వహణ, జల వనరుల శుద్ధి, ఆరోగ్య రంగం, ఈవి ఉత్పత్తి లాంటి రంగాలకు తన కార్యకలాపాలు విస్తరించడానికి గల అవకాశాలను ఎన్ఐఐఎఫ్ పరిశీలిస్తోంది.ఈ అంశాలు గవర్నింగ్ కౌన్సిల్ పరిశీలనకు వచ్చాయి. సమావేశానికి ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి శ్రీ అజయ్ సేథ్, ఆర్థిక సేవల విభాగం కార్యదర్శి శ్రీ వివేక్ జోషి, డీఎస్పీ గ్రూప్ చైర్మన్ శ్రీ మహేంద్ర కొఠారి, భారతీయ స్టేట్ బ్యాంక్ చైర్మన్ శ్రీ దినేష్ ఖారా మణిపాల్ గ్లోబల్ సంస్థ చైర్మన్ శ్రీ టి.వి.మోహన్ దాన్ పాయ్ హాజరయ్యారు.

280 సినిమాలు, 79 దేశాలు, 9 రోజులు, ఒక ఐఎఫ్ఎఫ్ఐ, జీరో సాకులు!

న్యూఢిల్లీ, నవంబర్ 18:ఐఎఫ్ఎఫ్ఐ 53వ ఎడిషన్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా గోవా తలిగోలోని డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియంలో ప్రారంభ వేడుకలకు సిద్ధంగా ఉంది. ఉత్సవంలోని ఈ ఎడిషన్ 280 చిత్రాల పాట్‌పౌరీని చలనచిత్ర ప్రతినిధులకు అందజేస్తుంది. మొత్తం 79 దేశాల నుండి ప్రజల జీవితాలు, ఆకాంక్షలు మరియు పోరాటాలలో మునిగిపోవడానికి వారిని ఆహ్వానిస్తుంది. వేడుకల సన్నాహాలు పూర్తి స్థాయిలో జరుగుతున్న నేపథ్యంలో ఫెస్టివల్ డైరెక్టర్ మరియు మేనేజింగ్ డైరెక్టర్, ఎన్ఎఫ్‌డిసి రవీందర్ భాకర్; సిఈఓ ఈఎస్‌జి శ్వేతికా సచన్; డైరెక్టర్ జనరల్, పిఐబి, మౌనిదీప్ ముఖర్జీ; మరియు అడిషనల్ డైరెక్టర్ జనరల్, పిఐబి, ప్రగ్యా పలివాల్ గౌర్ ఈరోజు పనాజీలోని ఓల్డ్ జిఎంసీ బిల్డింగ్‌లో కర్టెన్ రైజర్‌ని ఉద్దేశించి విలేకరుల సమావేశంలో ప్రసంగించారు.

డైటర్ బెర్నర్ దర్శకత్వం వహించిన ఆస్ట్రియన్ చిత్రం "అల్మా అండ్ ఆస్కార్'' ఈ ఉత్సవాన్ని ప్రారంభించనుంది. ప్రారంభ చిత్రం కోసం రెడ్ కార్పెట్ ఐనాక్స్-ఎ, పంజిమ్‌లో మధ్యాహ్నం 2.00 గంటలకు ప్రారంభమవుతుంది. అనంతరం సినిమా ప్రదర్శన మొదలవుతుంది.

పోలిష్ చిత్రం క్రెజెటోఫ్ జానుస్సి పర్ఫెక్ట్ నంబర్ ముగింపు చిత్రం. ముగింపు చిత్రానితి రెడ్ కార్పెట్ నవంబర్ 28వ తేదీ మధ్యాహ్నం 2.00 గంటలకు ఐనాక్స్-ఎ, పంజిమ్‌లో ప్రారంభమవుతుంది, ఆ తర్వాత సినిమా ప్రదర్శన ఉంటుంది.

వెర్నిడెన్ బ్రైన్ వోర్గాన్ రూపొందించిన ఫిక్షేషన్, జర్మనీ, కెనడా మరియు యూఎస్ఏలో 2022లో రూపొందించబడిన చలన చిత్రం మిడ్-ఫెస్ట్ చిత్రం.

భారతదేశానికి చెందిన 25 ఫీచర్ ఫిల్మ్‌లు మరియు 19 నాన్-ఫీచర్ ఫిల్మ్‌లు 'ఇండియన్ పనోరమ'లో ప్రదర్శించబడతాయి మరియు 183 సినిమాలు అంతర్జాతీయ ప్రోగ్రామింగ్‌లో భాగంగా ఉంటాయి.

ఈ ఉత్సవం 52వ దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత ఆశా పరేఖ్ కోసం తీస్రీ మంజిల్, దో బదన్ మరియు కటి పతంగ్ అనే మూడు చిత్రాల ప్రదర్శనతో ప్రత్యేక విభాగాన్ని అందిస్తుంది.

మణిపురి సినిమా 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా, మణిపూర్ స్టేట్ ఫిల్మ్ ఫిల్మ్ డెవలప్‌మెంట్ సొసైటీచే నిర్వహించబడిన ఐదు ఫీచర్లు మరియు ఐదు నాన్-ఫీచర్ చిత్రాలతో కూడిన ప్రత్యేక ప్యాకేజీని ఇండియన్ పనోరమ క్రింద ప్రదర్శించబడుతోంది.

ఈశాన్య భారతదేశం నుండి చిత్రాలను ప్రోత్సహించడానికి ఒక చొరవగా, 5 ఫీచర్ మరియు 5 నాన్-ఫీచర్ ఫిల్మ్‌లు మణిపురి సినిమా స్వర్ణోత్సవాన్ని జరుపుకుంటాయి.

పాన్ నలిన్ యొక్క చెలో షో-ది లాస్ట్ ఫిల్మ్ షో, ఉత్తమ విదేశీ భాష విభాగంలో ఆస్కార్‌కు భారతదేశం యొక్క అధికారిక ప్రవేశం మరియు మధుర్ భండార్కర్ యొక్క ఇండియా లాక్‌డౌన్ ప్రత్యేక ప్రదర్శనలు ఉంటాయి.

నేషనల్ ఫిల్మ్ ఆర్కైవ్స్ ఆఫ్ ఇండియా నుండి వచ్చిన చిత్రాలను ఎన్ఎఫ్‌డిసి 'ఇండియన్ రీస్టోర్డ్ క్లాసిక్స్' విభాగంలో ప్రదర్శించబడుతుంది. ఇందులో సోహ్రాబ్ మోడీ యొక్క 1957 కాన్క్యూస్ ద్రామా నౌషెర్వాన్-ఇ-ఆదిల్, రమేష్ మహేశ్వరి యొక్క 1969 జాతీయ అవార్డు గెలుచుకున్న పంజాబీ చిత్రం నానక్ నామ్ జహాజ్ హై, కె విశ్వనాథ్ యొక్క 1980 తెలుగు సంగీత నాటకం శంకరాభరణం మరియు రెండు సత్యజిత్ రే క్లాసిక్‌లు, 1977 కాలంనాటి నాటకం శాత్రంజన్ కే కిలాడీ మరియు 1989 కాలంనాటి సామాజిక నాటకం గణశత్రులు ఉన్నాయి.

సత్యజిత్ రే లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును స్పానిష్ చిత్ర దర్శకుడు కార్లోస్ సౌరాకు ప్రదానం చేస్తున్నారు. ప్రారంభ వేడుకలో ప్రముఖ చిత్రనిర్మాత తరపున ఆయన కుమార్తె అన్నా సౌరా అవార్డును స్వీకరిస్తారు. ఈ ఉత్సవంలో అతని రచనల పునరాలోచనను ప్రదర్శిస్తున్నారు.

ఫ్రాన్స్ 'స్పాట్‌లైట్' దేశం మరియు కంట్రీ ఫోకస్ ప్యాకేజీ కింద 8 సినిమాలు ప్రదర్శించబడతాయి.

'ఫిల్మ్ బజార్' వివిధ విభాగాలలో అత్యుత్తమ చిత్రాలను మరియు చిత్రనిర్మాతలను ప్రదర్శిస్తుంది. మొదటిసారిగా పెవిలియన్లు మార్చే డు కేన్స్ వంటి ప్రధాన అంతర్జాతీయ మార్కెట్లకు అనుగుణంగా ఐఎఫ్ఎఫ్ఐలో ప్రదర్శించబడతాయి. ఈ ఏడాది మొత్తం 42 పెవిలియన్లు ఉంటాయి. వివిధ రాష్ట్ర ప్రభుత్వాల చలనచిత్ర కార్యాలయాలు, పాల్గొనే దేశాలు, పరిశ్రమల క్రీడాకారులు మరియు మంత్రిత్వ శాఖ నుండి మీడియా యూనిట్లను కలిగి ఉంటారు.

పునరుద్ధరింపబడిన అనేక క్లాసిక్‌ల చిత్రాల హక్కులను కొనుగోలు చేయడం మరియు ప్రపంచవ్యాప్తంగా ఉన్న చలనచిత్రోత్సవాలలో వాటిని ఉపయోగించుకోవడం కోసం 'ద వ్యూయింగ్ రూమ్'లో అందుబాటులోకి రావడం ఇదే మొదటిసారి.

పుస్తకాలలో ముద్రించిన మంచి కథలు మరియు వస్త్రకాలను స్వీకరించడం ద్వారా తీయగల మంచి చిత్రాల మధ్య అంతరాన్ని తగ్గించడానికి ఒక కొత్త బుక్ అడాప్టేషన్ ప్రోగ్రామ్‌ను బుక్స్ టు బాక్స్ ఆఫీస్ పేరుతో ప్రవేశపెట్టినట్లు ఫెస్టివల్ డైరెక్టర్ తెలియజేశారు. ఆన్-స్క్రీన్ కంటెంట్‌గా మార్చగల పుస్తకాల హక్కులను విక్రయించడానికి కొంతమంది ఉత్తమ ప్రచురణకర్తలు హాజరు కావాలని భావిస్తున్నారు.

సినిమాకి మద్దతు ఇవ్వడానికి మరియు ప్రోత్సహించడానికి హిందీ చిత్రాల అనేక గాలా ప్రీమియర్‌లు వారి నటీనటులతో ఉంటాయి. వీటిలో పరేష్ రావల్ యొక్క ది స్టోరీటెల్లర్, అజయ్ దేవగన్ మరియు టబుల దృశ్యం 2, వరుణ్ ధావన్ మరియు కృతి సనన్ యొక్క భేదియా మరియు యామి గౌతమ్ యొక్క లాస్ట్ ఉన్నాయి. రాబోయే తెలుగు చిత్రం రేమో, దీప్తి నావల్ మరియు కల్కి కోచ్‌లిన్ యొక్క గోల్డ్ ఫిష్ మరియు రణదీప్ హుడా మరియు ఇలియానా డిక్రూజ్‌ల తేరా క్యా హోగా లవ్లీ కూడా ఐఎఫ్ఎఫ్ఐలో ప్రదర్శించబడుతున్నాయి. అలాగే వధంధీ, ఖాకీ మరియు ఫౌదా సీజన్ 4 వంటి ఓటీటీ షోల ఎపిసోడ్‌లు కూడా ఉన్నాయి.

ప్రసార మరియు సమాచార మంత్రిత్వ శాఖ చేపట్టిన '75 క్రియేటివ్ మైండ్స్ ఆఫ్ టుమారో' రెండవ ఎడిషన్ మరో ఆకర్షణ అని ఫెస్టివల్ డైరెక్టర్ తెలియజేశారు. 75 ఏళ్ల భారత స్వాతంత్ర్యానికి ప్రతీకగా సినీ నిర్మాతల సంఖ్య గుర్తింపు పొందింది.

ఫెస్టివల్ డైరెక్టర్ మీడియాతో మాట్లాడుతూ క్రిజిస్‌టోఫ్ జానుస్సీ, లావ్ డియాజ్, నదవ్ లాపిడ్, జింకో గోటో, మాడ్డీ హాసన్, జాన్ లాయిడ్ క్రూజ్, జెనెసిస్ రోడ్రిగ్జ్, మార్క్ ఒస్బోర్న్, జియోన్ క్యు హ్వాన్, డానియల్ గ్వాన్, డేనియల్ గ్లాడోతో సహా 118 మంది అంతర్జాతీయ సినీ ప్రముఖులు ఉత్సవానికి హాజరవుతున్నట్టు తమ అభిప్రాయాలను ధృవీకరించారు. అలాగే 221 మంది భారతీయ సినీ ప్రముఖులు కూడా వస్తున్నారని తెలిపారు.

వీరిలో అజయ్ దేవగన్, సునీల్ శెట్టి, వరుణ్ ధావన్, కృతి సనన్, ప్రభుదేవా, మనోజ్ బాజ్‌పేయి, నవాజుద్దీన్ సిద్ధిక్, శేఖర్ కపూర్, రానా దగ్గుబాటి, మణిరత్నం, ఏఆర్ రెహమాన్, పంకజ్ త్రిపాఠి, పరేష్ రావల్, అక్షయ్ ఖన్నా, కల్కి డిక్రూట్, విజనమ్, డిక్రూవ్‌గాన్ ఇచ్లిన్, ఆర్ బాల్,కీ అనుపమ్ ఖేర్ మరియు భూషణ్ కుమార్ మొదలైన వారు ఉన్నారు.

నవంబర్ 20, 2022న డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియం, తలిగో, గోవాలో ప్రారంభోత్సవం జరుగుతుంది. గాలా రెడ్ కార్పెట్ ప్రారంభోత్సవం సాయంత్రం 4.00 గంటలకు ప్రారంభమవుతుంది. ఆ తర్వాత ప్రారంభోత్సవం సాయంత్రం 5.00 నుండి రాత్రి 9.00 వరకు ఉంటుంది. ఓపెనింగ్ వేడుక ప్రసార హక్కులను మీడియా భాగస్వామికి ఇచ్చామని, సాంస్కృతిక ప్రదర్శనలతో కూడిన వినోద విభాగం మినహా ప్రారంభ వేడుక వీడియోగ్రాఫిక్ కవరేజీ పబ్లిక్ బ్రాడ్‌కాస్టర్ దూరదర్శన్ ద్వారా మాత్రమే ఉంటుందని ఫెస్టివల్ డైరెక్టర్ తెలియజేశారు. వినోద విభాగం యొక్క వీడియోగ్రాఫిక్ కవరేజ్ మీడియా భాగస్వామికి మాత్రమే కేటాయించబడింది; ఏది ఏమైనప్పటికీ, వినోద విభాగంతో సహా వేడుకకు సంబంధించిన ఎంపిక చేసిన వీడియో ఫుటేజీలు అదే రోజు మీడియాకు అందుబాటులో ఉంచబడతాయి. మొత్తం ఈవెంట్ కోసం స్టిల్ ఫోటోగ్రఫీకి అనుమతి ఉంది. అంతేకాకుండా, మీడియా రెడ్ కార్పెట్‌పై కార్యక్రమాలను కూడా కవర్ చేయవచ్చు.

అదే విధంగా ముగింపు వేడుక నవంబర్ 28, 2022న డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియం, తలిగో, గోవాలో నిర్వహించబడుతుంది. గాలా రెడ్ కార్పెట్ సాయంత్రం 4.00 గంటలకు ప్రారంభమవుతుంది, ఆ తర్వాత ముగింపు కార్యక్రమం సాయంత్రం 4.45 నుండి 7.00 గంటల వరకు జరుగుతుంది.

గోవా సెక్షన్‌లోని ఫిల్మ్ డెలిగేట్‌లకు 7 నాన్ ఫీచర్ ఫిల్మ్‌లను అందజేస్తున్నట్లు సిఈఓ, ఈఎస్‌జి శ్వేతిక సచన్ మీడియాకు తెలియజేశారు. ఆ ఏడు సినిమాలు అర్డో డిస్, బిఫోర్ ఐ స్లీప్, ది వైట్ షర్ట్, విండ్ చైమ్స్, ది వైట్ డ్రీమ్, గోయ్ స్వాతంత్ర్యచే హోంఖాన్ మరియు నిమ్యా దిసాక్. చిత్రనిర్మాత వినోద్ గణత్రాతో కూడిన జ్యూరీ; నిర్మాత, దర్శకుడు మరియు రచయిత ఇమో సింగ్; మరియు నిర్మాత మరియు నటుడు పంపపల్లి సందీప్ కుమార్ మొత్తం 10 ఎంట్రీల నుండి చిత్రాలను ఎంచుకున్నారు.

వేడుకకు సంబంధించిన ఇతర ఆకర్షణల గురించి కూడా సీఈఓ మాట్లాడారు, మీరు ఆ వివరాలను ఇక్కడ చూడవచ్చు. ప్రస్తావీవ.

పిఐబి ఏర్పాటు చేసిన పబ్లిక్ కమ్యూనికేషన్స్ మరియు మీడియా ఫెసిలిటేషన్స్ ఏర్పాట్ల గురించి ఏడిజి, పిఐబి, ప్రజ్ఞా పలివాల్ గౌర్ మీడియాకు వివరించారు. మీడియా అక్రిడిటేషన్ కోసం 500 మందికి పైగా జర్నలిస్టులు దరఖాస్తు చేసుకున్నారని, దాదాపు 420 దరఖాస్తులను ప్రాసెస్ చేశామని ఏడీజీ తెలిపారు.

మీడియా డెలిగేట్ కార్డుల పంపిణీ కూడా ఇప్పటికే ప్రారంభమైందని ఆమె తెలిపారు. వేడుకకు సంబంధించిన వివిధ కోణాలపై పిఐబి ఫోటోలు మరియు మల్టీమీడియా పత్రికా ప్రకటనలు / ఐఎఫ్ఎఫ్ఐ క్రానికల్స్, ఇంగ్లీష్, హిందీ, ఉర్దూ మరియు దేశంలోని ఇతర ప్రాంతీయ భాషలలో విడుదల చేస్తున్నట్లు ఆమె చెప్పారు. పిఐబి మీడియా సమావేశాలను నిర్వహిస్తోంది లేదా మేము చిత్రనిర్మాతలు మరియు సినీ ప్రముఖులు మరియు మీడియా మరియు ఫెస్టివల్ ప్రతినిధుల మధ్య ఐఎఫ్ఎఫ్ఐ టేబుల్ టాక్స్ అని పిలుస్తామని తెలిపారు. ఈ సెషన్‌లు పిఐబి ఇండియా యొక్క యూట్యూబ్ ఛానెల్‌లో కూడా ప్రత్యక్ష ప్రసారం చేయబడతాయి. వేడుకలు ప్రజల భాగస్వామ్యం, ఆసక్తిని మెరుగుపరచడానికి పిఐబి సోషల్ మీడియా కమ్యూనికేషన్‌లతో వీటిని భర్తీ చేస్తోంది; దీని కోసం మీమ్‌లు మరియు అనుకూల వీడియోల వంటి సృజనాత్మక కమ్యూనికేషన్ రూపాలను కూడా ఉపయోగిస్తున్నాము. పిఐబి పండుగ ఇ-న్యూస్

రైతు సంక్షేమమే ధ్యేయం : మంత్రి జగదీష్ రెడ్డి

నల్గొండ, నవంబర్ 18::రైతు సంక్షేమమే ధ్యేయంగా తెరాస ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రములోని పాత వ్యవసాయ మార్కెట్లో పత్తి మార్కెట్ కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కేంద్రం అవలంభిస్తున్న కార్మిక, కర్షక, ప్రజావ్యతిరేక విధానాలు తిప్పికొడుతున్న సీఎం కేసీఆర్ దేశానికి వేగుచుక్కగా కనబడుతున్నారన్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమానికి రాష్ట్ర బడ్జెట్లో 60 శాతం వ్యవసాయానికి కేటాయించారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు 20 లక్షల బోర్లతో వ్యవసాయం చేసిన రైతులు నేడు 24 గంటల ఉచిత విద్యుత్ తో తమకున్న భూమిని అంతా వ్యవసాయం చేస్తున్నారన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం లేకున్నా విద్యుత్ రంగంలో తనదైన విధానంతో దేశంలో ఉచిత విద్యుత్ అందిస్తున్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణ అని వెల్లడించారు. రైతు ఆరుగాలం కష్టపడి పండించిన పంట అమ్ముకునే మార్కెట్లను బీజేపీ ప్రభుత్వం తీసివేయాలని చూస్తే తెలంగాణలో మాత్రం ముఖ్యమంత్రి కేసీఆర్ పట్టుదలతో మార్కెట్లను నడుపుతున్నామని వివరించారు. ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని బలపరచాలని, దేశానికి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వం చాలా అవసరమని పేర్కొన్నారు.

తిరుమల శ్రీవారికి ద్విచక్ర వాహనం విరాళం

తిరుపతి, నవంబర్ 18: తిరుమల శ్రీవారికి టీవీఎస్ మోటార్స్ సంస్థ నూతన మోడల్ రొనిన్ ద్విచక్ర వాహనాన్ని విరాళంగా శుక్రవారం అందించింది. 225 అఅ సామర్థ్యం గల ఈ వాహనం ధర రూ.1,81,845 అని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ముందుగా అలయం వద్ద ఈ వాహనానికి పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం టీవీఎస్ సంస్థ చైర్మన్ వేణుశ్రీనివాసన్, ఎండీ సుదర్శన్ వేణు తరపున సంస్థ ప్రతినిధి కె.వరదరాజన్ వాహనం పత్రాలను టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు సిద్ధార్థ్, తిరుపతి శ్రీనివాస టీవీఎస్ డీలర్ రాజా రెడ్డి, తిరుమల డీఐ జానకీరామ్ రెడ్డి పాల్గొన్నారు.

నాగర్ కర్నూలు జిల్లాలో పోడు వివాదం.. 9మందికి తీవ్రగాయాలు

నాగర్ కర్నూలు, నవంబర్ 18: నాగర్ కర్నూలు జిల్లా నార్లాపూర్?లో పోడు వివాదం చెలరేగింది. నార్లాపూర్ – కుడుకిల్ల గ్రామ రైతుల మధ్య ఘర్షణ నెలకొంది.దీంతో ఇరు గ్రామాల రైతుల పరస్పరం కర్రలు, రాళ్లతో దాడులకు పాల్పడ్డారు. ఈ దాడుల్లో 9మందికి తీవ్రగాయాలయ్యాయి. పోడు భూముల సర్వే నేపథ్యంలో ఇరువర్గాల మధ్య వివాదం చెలరేగింది. సర్వేను ఆపాలని కొందరు, సర్వేను కొనసాగించాలని మరికొందరు డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలోనే రెండు గ్రామాలకు చెందిన రైతుల మధ్య వివాదం నెలకొంది.

హాస్టళ్లలో నాడు-నేడుకు రూ.3,364కోట్లు.. గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సీఎం జగన్..

అమరావతి: నవంబర్ 18:రూ.3,364కోట్లతో హాస్టళ్లలో నాడు-నేడుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అంగన్‌వాడీలు, సంక్షేమ హాస్టళ్లపై సీఎం జగన్ సమీక్షించారు.

ఇందుకోసం తొలి విడత కింద రూ.1500 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. అంగన్‌వాడీల్లో నాడు-నేడుకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ గతంలో ఇచ్చిన ఆదేశాల అమలు ప్రగతిని అధికారులు వివరించారు.

పిల్లలకు మంచి మౌలిక సదుపాయాలతో పాటు కిచెన్ల ఆధునీకరించనున్నట్లు వెల్లడించారు. మన పిల్లలే అక్కడకి వెళ్తారనుకుంటే ఎలాంటి వాతావరణం ఉండాలని కోరుకుంటామో అవన్నీ కూడా అంగన్‌వాడీలలో ఉండాలని సీఎం జగన్ స్పష్టం చేశారు. అంగన్‌వాడీలలో టాయిలెట్ల నిర్వహణ, పరిశుభ్రతకు పెద్దపీట వేయాలన్నారు. ఈ మేరకు సమగ్ర కార్యాచరణ సిద్ధం చేయాలని చెప్పారు. అనంతరం గురుకుల పాఠశాలలు, హాస్టళ్లలో నాడు ? నేడుపై సీఎం సమీక్షించారు. మొత్తం మూడు దశల్లో ఈ కార్యక్రమం చేపట్టాలని? హాస్టళ్లలో ఇప్పుడున్న పరిస్థితులు పూర్తిగా మారాలన్నారు. హాస్టళ్లలోకి వెళ్లేసరికి జైల్లోకి వెళ్లిన భావం పిల్లలకు ఉండకూడదన్నారు.

నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ స్కీమ్ దరఖాస్తులు సమర్పించడానికి గడువు తేదీ నవంబర్ 30,

న్యూఢిల్లీ, నవంబర్ 18:2022-23 ఆర్థిక సంవత్సరానికి ఎన్ఎంఎంఎస్ఎస్ కోసం దరఖాస్తులను సమర్పించడానికి చివరి తేదీని నవంబర్ 30, 2022 వరకు పొడిగించారు. పేద కుటుంబాల్లోని ప్రతిభావంతులైన విద్యార్థులకు 'నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ స్కీమ్' కింద కేంద్ర ప్రభుత్వం ఉపకార వేతనాలు ఇస్తోంది. 8వ తరగతి తర్వాత బడి మానేస్తున్న వారిని అడ్డుకుని, చదువు కొనసాగించేలా వారిని ప్రోత్సహించేందుకు ఉపకార వేతనాలు అందిస్తోంది. 9వ తరగతి నుంచి ఎంపిక చేసిన విద్యార్థులకు ఏటా ఒక లక్ష కొత్త స్కాలర్‌షిప్‌లు అందుతాయి. రాష్ట్ర ప్రభుత్వ, ఎయిడెడ్, స్థానిక సంస్థల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు 10 నుంచి 12వ తరగతి వరకు కొనసాగడానికి లేదా చదువును మధ్యలో ఆపేసిన విద్యార్థులు తిరిగి కొనసాగించడానికి ఉపకార వేతనాలు ఇస్తారు. స్కాలర్‌షిప్ మొత్తం సంవత్సరానికి రూ.12000/-.

నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ స్కీమ్‌ను నేషనల్ స్కాలర్‌షిప్ పోర్టల్‌లో (ఎన్ఎస్‌పీ) చేర్చారు. విద్యార్థుల ఉపకార వేతన పథకాల కోసం రూపొందించిన ఏక గవాక్ష వేదిక ఇది. ఎన్ఎంఎంఎస్ఎస్ స్కాలర్‌షిప్‌లు డీబీటీ పద్ధతిలో పబ్లిక్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ సిస్టం (పీఎఫ్ఎంఎస్) ద్వారా నేరుగా విద్యార్థుల బ్యాంక్ ఖాతాల్లో క్రెడిట్ అవుతాయి.

తల్లిదండ్రుల ఏడాది ఆదాయం రూ. 3,50,000/- కంటే మించని విద్యార్థులు ఈ ఉపకార వేతనం అందుకోవడానికి అర్హులు. స్కాలర్‌షిప్ పొందే విద్యార్థుల ఎంపిక కోసం రాత పరీక్ష నిర్వహిస్తారు. ఈ పరీక్షకు హాజరు కావడానికి విద్యార్థులు 8వ తరగతి పరీక్షలో కనీసం 55% మార్కులు లేదా దానికి సమానమైన గ్రేడ్ కలిగి ఉండాలి. ఎస్‌సీ/ఎస్టీ విద్యార్థులకు 5% సడలింపు ఉంటుంది.

ధృవీకరణలో రెండు స్థాయిలు ఉంటాయి. మొదటి దశ (ఎల్1) ఇన్‌స్టిట్యూట్ నోడల్ అధికారి (ఐఎన్‌వో) స్థాయి, రెండో దశ (ఎల్2) జిల్లా నోడల్ అధికారి (డీఎన్‌వో) స్థాయి. ఐఎన్‌వో స్థాయి (ఎల్1) ధృవీకరణకు చివరి తేదీ 15 డిసెంబర్ 2022. డీఎన్‌వో స్థాయి (ఎల్2) ధృవీకరణకు చివరి తేజీ 31 డిసెంబర్ 2022.

జనాభా ప్రకారం బిసిలకు విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లను 50 శాతంకు పెంచాలి

-బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా ప్రదాన కార్యదర్శి నల్లమేకల విజయ డిమాండ్

నల్లగొండ నవంబర్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఇడబ్లుఎస్ రిజర్వేషన్లకు 50 శాతం పరిమితి తొలగించి బిసిల విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లను కూడా జనాభా ప్రకారం 50 శాతం కు పెంచాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా ప్రదాన కార్యదర్శి నల్లమేకల విజయ డిమాండ్ చేసారు. జాతీయ బిసి సంక్షేమ సంఘం నల్లగొండ జిల్లా ఆధ్వర్యం లో శుక్రవారం ఇడబ్లుఎస్ రిజర్వేషన్ల పై నల్లగొండ జిల్లా అంబేద్కర్ భవన్ లోబిసిసంక్షేమ సంఘం, ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలోబిసి,ఎస్టి,ఎస్టి,మైనారిటీ సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి నల్లమేకల విజయ ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రసంగించారు. సుప్రీంకోర్టు ఇడబ్లుఎస్ రిజర్వేషన్లను సమర్ధిస్తూ తీర్పు చెప్పినందున జనాభా ప్రకారం బీసీ రిజర్వేషన్లను విద్యా, ఉద్యోగ రంగాలలో,స్థానిక సంస్థల ఎన్నికలలో , కేంద్రంలో 27 శాతం నుంచి 50శాతం పెంచాలని, చట్టసభలలో కూడా బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టాలని అలాగే బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలలో రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేసారు. ఇడబ్లుఎస్ రిజర్వేషన్ పై సుప్రీం కోర్ట్ తీర్పుతో ౫ఆ ,౫ ,ఃఅ ,మైనారిటీ సామాజిక వర్గాలకు అన్యాయం జరుగు తున్నన్నారు. బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలలో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేసారు.ఇటీవల ఇడబ్లుఎస్ రిజర్వేషన్లు చెల్లుతాయని, 50% గరిష్ట పరిమితి కూడా సరికాదని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. అలాగే 103వ రాజ్యాంగ సవరణ ద్వారా పార్లమెంట్ 50 శాతం గరిష్ట పరిమితి తొలగించి ఇడబ్లుఎస్ ? లకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించారు. కేంద్ర ప్రభుత్వం చట్టం చేసింది. దీనితో రిజర్వేషన్లపై ఉన్న గరిష్ట పరిమితి తొలగిపోయింది. రిజర్వేషన్లపై న్యాయపరంగా, చట్టపరంగా, రాజ్యాంగపరంగా యున్న అవరోధాలు తొలగిపోయాయి. కావున వెంటనే బీసీ రిజర్వేషన్లను జనాభా ప్రకారం కేంద్రంలో 27 శాతం నుంచి 50 శాతం పెంచాలని కోరారు.అనంతరం సమావేశానికి అధ్యక్షత వహించిన బిసి సంక్షేమ సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు దుడుక లక్ష్మినారాయణ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో అన్ని కులాలకు, సామాజిక వర్గాలకు వారి వారి జనాభా ప్రకారం రాజకీయ రంగంలో ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేసారు. జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర మైనారిటి విభాగం అధ్యక్షులు ఎం.ఏ. ఖదీర్ మాట్లాడుతూ మనదేశంలో 56 శాతం జనాభా కలిగిన బీసీలకు ఇంతవరకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించకుండా ఈ కులాలను అణచిపెట్టారు. ప్రపంచంలో అణచివేతకు వివక్షకు గురైన అన్ని వర్గాలకు, అన్ని రంగాలలో వాటా ఇచ్చి ఇతర అభివృద్ధి చెందిన వర్గాలతో సమానంగా అభివృద్ధి చేశారు. కానీ మనదేశంలో పీడిత కులాలను ఇంకా అంది వేయడానికి చూస్తున్నారు తప్ప అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు.బీసీలకు ఇచ్చేది బిక్షం కాదు. ఇది రాజ్యాంగ బద్ధమైన ప్రజాస్వామ్య హక్కు స్వాతంత్రం వచ్చినప్పుడు బీసీలకు అసెంబ్లీ - పార్లమ్మెంటుల్లో రిజర్వేషన్లు పెట్టకుండా అన్యాయం చేశారు. ఉద్దేశపూర్వకంగా ఈ కులాలను అందిచేస్తున్నారని విమర్శించారు. 2023 లో సేకరించి బోయే జనాభా గణనలో కులాల వారిగా బీసీ జనాభా గణన చేయాలని సమావేశం కోరింది. ఎస్సీ/ఎస్టీల జనాభా ను కులాల వారిగా సేకరిస్తున్నారు. బీసీల జనాభా సేకరించడానికి అభ్యంతరాలు ఏమిటి? చట్టపరమైన, న్యాయపరమైన అవరోధాలు ఏమీ లేవు. పులులు తదితర జంతువుల లెక్కలు ఉన్నాయి. కానీ బిసి జనాభా లెక్కలు చేయాలంటే అనేక అభ్యంతరాలు చెబుతున్నారు. ఈ వైఖరి మార్చుకోకపోతే బీసీలు తిరుగుబడ తారని హెచ్చరించారు.సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి , వడ్డెబోయిన సైదులు, వర్కింగ్ ప్రెసిడెంట్ విర్యాల వెంకటేశం, ఉద్యోగుల సంఘం అధ్యక్షులు వంగూరు నారాయణ యాదవ్, రిటైర్డ్ ఐఏఎస్ సొల్లేటి ప్రభాకర్, పెరిక కరణ్, జయరాజ్, పాలడుగు నాగార్జున, పెరిక వెంకటేశ్వర్లు, ఎండి నజీర్, ఆదిమూల శ్రీనివాసులు, వెంకన్న దుర్గ రాందాసు, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

దేశానికి వేగుచుక్క సీఎం కేసీఆర్ : మంత్రి జగదీష్‌రెడ్డి

సూర్యపేట, నవంబర్ 18:: కేంద్రం అవలంభిస్తున్న కార్మిక, కర్షక, ప్రజావ్యతిరేక విధానాలు తిప్పికొడుతున్న సీఎం కేసీఆర్ దేశానికి వేగుచుక్కగా కనబడుతున్నారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రములోని పాత వ్యవసాయ మార్కెట్లో పత్తి మార్కెట్ కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.

తెలంగాణ రాష్ట్రానికి ఒక రైతు ముఖ్యమంత్రిగా ఉండడంతో రాష్ట్ర రైతాంగానికి పెద్ద ఊరట అని అన్నారు.

సీఎం కేసీఆర్ రైతుల సంక్షేమానికి పాటుపడుతూ రాష్ట్ర బడ్జెట్లో 60 శాతం వ్యవసాయానికి కేటాయించారని పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి కావలసిన సాగునీరు, పంట పెట్టుబడి, మార్కెట్ సౌకర్యం కల్పించేందుకు విశేష కృషి చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు 20 లక్షల బోర్లతో వ్యవసాయం చేసిన రైతులు నేడు 24 గంటల ఉచిత విద్యుత్ తో తమకున్న భూమిని అంతా వ్యవసాయం చేస్తున్నారన్నారు.

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం లేకున్నా విద్యుత్ రంగంలో తనదైన విధానంతో దేశంలో ఉచిత విద్యుత్ అందిస్తున్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణ అని వెల్లడించారు. ప్రజలకు ఒక పూట తిండి పెట్టలేని విధానాలు కేంద్రం అవలంబిస్తుంటే ముఖ్యమంత్రి కేసీఆర్ నేడు దేశానికి అన్నం పెట్టేలా తెలంగాణను తీర్చిదిద్దారన్నారు. రైతు ఆరుగాలం కష్టపడి పండించిన పంట అమ్ముకునే మార్కెట్లను బీజేపీ ప్రభుత్వం తీసివేయాలని చూస్తే తెలంగాణలో మాత్రం ముఖ్యమంత్రి కేసీఆర్ పట్టుదలతో మార్కెట్లను నడుపుతున్నామని వివరించారు. ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని బలపరచాలని, దేశానికి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వం చాలా అవసరమని పేర్కొన్నారు.

ఆరోగ్య సేవల్లో అత్యాధునిక సాంకేతిక వైద్య పరికరాల అందుబాటుతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ, నవంబర్ 18:ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో భారతదేశం ప్రపంచంలోనే అత్యంత చౌకైన ఆరోగ్య సంరక్షణ గమ్యస్థానంగా మారిందని, అత్యాధునిక సాంకేతిక వైద్య పరికరాలతో సంపూర్ణ ఆరోగ్య సేవలను అందిస్తోందని కేంద్ర సైన్స్ -టెక్నాలజీ, ఎర్త్ సైన్సెస్ శాఖల సహాయ మంత్రి (ఇండిపెండెంట్ ఛార్జ్), పీఎంవో, సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్లు, అణుశక్తి, అంతరిక్ష శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు.

2019-2022 మధ్య కాలంలో విదేశీయులకు 10 లక్షలకు పైగా మెడికల్ వీసాలు జారీ అయ్యాయని, ప్రపంచంలో మెడికల్ టూరిజం హబ్ గా దేశం వేగంగా అభివృద్ధి చెందుతోందని ఎకనామిక్ టైమ్స్ హెల్త్ కేర్ లీడర్స్ సమ్మిట్-2022లో డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. మహమ్మారి సమయంలో అంతర్జాతీయ ప్రయాణాలపై దాదాపు పూర్తి నిషేధం ఉన్నందున ఈ సంఖ్య చాలా ముఖ్యమైనదని ఆయన అన్నారు. భారత దేశంలో ప్రపంచ వ్యాప్తంగాను, జాతీయంగాను ప్రపంచ ప్రమాణాలతో చికిత్సను చౌకగా అందించే గుర్తింపు పొందిన 600 ఆసుపత్రులు ఉన్నాయని మంత్రి వివరించారు.2025 నాటికి భారతదేశంలో ఆరోగ్య సంరక్షణ రంగం 50 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని, గ్లోబల్ మెడికల్ టూరిజం మార్కెట్ విలువ 72 బిలియన్ డాలర్లు ఉంటుందని డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. 2023 నాటికి వైద్య పర్యాటక రంగం లో భారత దేశం వాటా 10

బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని ఆయన చెప్పారు. అంతేకాక, దేశం ప్రపంచంలోనే అతిపెద్ద జనరిక్ ఔషధాల సరఫరాదారు అని మంత్రి తెలిపారు."చురుకైన ప్రభుత్వ చొరవల ద్వారా భారతదేశంలో ఒక సమ్మిళిత ఆరోగ్య సంరక్షణ పర్యావరణ వ్యవస్థను నిర్మించడం" అనే అంశంపై డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, గత నెలలోనే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గుజరాత్ లో ఆరోగ్య సౌకర్యాలను ప్రారంభించిన సందర్భంగా, "ప్రజల సమస్యల పట్ల ప్రభుత్వ హృదయం, ఉద్దేశ్యం నిండిపోకపోతే, తగిన ఆరోగ్య మౌలిక సదుపాయాల కల్పన సాధ్యం కాదు" అని అన్నారని గుర్తు చేశారు.

అందరికీ అందుబాటు ధరలో ఆరోగ్య సంరక్షణను సృష్టించడానికి ప్రభుత్వ ఉద్దేశం , విధానాలు సరైన అమరికలో ఉన్నాయని మంత్రి నొక్కిచెప్పారు.

2014 నుండి, మోదీ ప్రభుత్వం శాస్త్రీయ నైపుణ్యం ఉత్సాహాన్ని ఉపయోగించుకోవడంలో , ప్రస్తుత తరానికి అత్యంత ముఖ్యమైన ఆరోగ్య సంరక్షణ సవాళ్లను పరిష్కరించడంలో, భవిష్యత్తుకు సిద్ధంగా ఉండటంలో పట్టు బిగించిందని డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. సైన్స్, రీసెర్చ్ ద్వారా బలమైన లైఫ్ సైన్సెస్ ఎకోసిస్టమ్ ను నిర్మించడంలో కూడా భారీ ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఇది ఆరోగ్య అసమానతలను తగ్గిస్తుందని, ఇంకా వ్యాక్సిన్లు, థెరప్యూటిక్స్ , డయాగ్నోస్టిక్స్ రంగాల నిరంతర విజయాలపై స్పష్టమైన రోడ్ మ్యాప్ నిర్మిస్తుందని ఆయన అన్నారు.దేశంలో ఆరోగ్య సంరక్షణ భాగస్వాములు ఒక శక్తివంతమైన ఆరోగ్య సంరక్షణ పర్యావరణ వ్యవస్థను సృష్టించడానికి మద్దతు ఇచ్చేందుకు ప్రభుత్వం రూపొందించిన కార్యాచరణ ప్రణాళిక నిధులు, ప్రోత్సాహకాలు, ప్రభుత్వ- పరిశ్రమ-విద్యా భాగస్వామ్యం ఇంక్యుబేషన్ ద్వారా సాధ్యమవుతోందని ఆయన అన్నారు.

కోవిడ్-19 సమయంలో భారతదేశ నాయకత్వ పాత్రను యావత్ ప్రపంచం గుర్తించిందని, ఇది పూర్తిగా డిజిటల్ ప్లాట్ ఫాం - కోవిన్ -ద్వారా 220 కోట్లకు పైగా టీకాలను అందించే అరుదైన ఘనతను సాధించిందని, ఈ ప్రక్రియ కొనసాగుతుందని డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు. అంటువ్యాధులను ఎదుర్కోవడానికి అత్యంత చౌకైన ఆరోగ్య జోక్యాలలో ఒకటిగా వ్యాక్సిన్ ల ప్రాముఖ్యతను నొక్కిచెప్పిన మంత్రి, మహమ్మారి సమయంలో, ప్రపంచవ్యాప్తంగా వ్యాక్సిన్ల వేగవంతమైన అభివృద్ధి , పంపిణీలో భారతదేశం కీలక పాత్ర పోషించిందని అన్నారు. పరిశ్రమ, విద్యాసంస్థలు ప్రభుత్వాల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడం ద్వారా వ్యాక్సిన్ల కోసం ఎండ్-టు-ఎండ్ అభివృద్ధికి , టెస్టింగ్ పైప్‌లైన్‌కు మద్దతు లభించిందని ఆయన తెలిపారు.

2015లో ఎర్రకోట నుంచి మోదీ ప్రారంభించిన స్టార్ట్ అప్ ఇండియా కింద 2014లో 400 స్టార్టప్ ల నుంచి నేడు80,000కు పైగా స్టార్టప్ లను కలిగి ఉన్నామని ఈ శిఖరాగ్ర సమావేశం అంశంగా సానుకూల ప్రభుత్వ చొరవలను దీనిని ఉత్తమంగా వివరించవచ్చని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. శాస్త్ర , సాంకేతిక విజ్ఞానం, ఆవిష్కరణలపై ప్రధాన మంత్రి ప్రత్యేకంగా దృష్టి సారించడం దేశంలోని యువతకు కొత్త ఆలోచనలతో సమస్యలను పరిష్కరించ డానికి స్ఫూర్తినిస్తోందని, ఐటి, వ్యవసాయ రంగం, వైమానిక రంగం, విద్య , ఇంధనం, ఆరోగ్యం ,అంతరిక్ష రంగాలలో స్టార్టప్ లు శరవేగంగా ఎదుగుతున్నాయని ఆయన అన్నారు.ప్రస్తుతం భారతదేశంలో 4,000కు పైగా హెల్త్ టెక్ స్టార్టప్ లు ఉన్నాయని, ఆరోగ్య పరిస్థితులను పర్యవేక్షించడానికి సహాయపడే వేదికలు, అస్వస్థతలు, వ్యాధులను గుర్తించడానికి ఎ ఐ ని ఉపయోగించే అనువర్తనాలు, రోగులను వైద్యులతో అనుసంధానించే వేదికలు ఇంకా మరెన్నో ఉన్నాయని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. ఈ పర్యావరణ వ్యవస్థ మరింత అభివృద్ధి చెందుతుందని ప్రపంచంలో ప్రముఖ రంగంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

అమెరికాలో అగ్రస్థానంలో తెలుగుభాష.. తెలుగు సాంప్రదాయలకి పెద్దపీట

హైదరాబాద్, నవంబర్ 18: ఈ మధ్య కాలంలో భారతీయులు ఇతర దేశాల్లో పలు కీలక పదవులని చేజిక్కించుకుని తమ సత్తాని చాటుతున్నారు.. రీసెంట్ గా బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ కూడా భారతీయుడు కావడం విశేషం. కాగా అమెరికాలో సెటిల్ అవుతున్న భారతీయుల్లో ఎక్కువగా మన తెలుగు వాళ్లు ఉండటం గమనార్హం. ఈ క్రమంలోనే అమెరికాలో తెలుగు భాష మాట్లాడే వారి సంఖ్య గణనీయంగా పెరిగి పోతోందట. అమెరికాలో ఆసియన్ దేశాలను ఆధిపత్యాన్ని సైతం తెలుగు భాష వెనక్కి నెట్టి అగ్రస్థానంలో నిలిచిందని తాజాగా ఓ అధ్యయనంలో వెల్లడి కావడం అందరిని ఆశ్చర్యానికి గురిచేస్తోంది.

గత పదేళ్లలో అమెరికాలో అత్యధికంగా అభివృద్ధి చెందుతున్న భాషలపై పలువురు పరిశోధనలు చెప్పారు. వీరి అంచనా ప్రకారంగా తెలుగు 150 శాతం మేర.. అరబిక్ 61 శాతం.. ఉర్దూ 45 శాతం.. చైనీస్ 35 శాతం.. గుజరాతి 31 శాతం మేర అభివృద్ధి చెందాయి. తెలుగు మాట్లాడే జాబితాలో మిస్ యూఎస్ నీనా దావులూరి.. మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల సైతం ఉన్నారు ..అమెరికాలో ఆసియన్ దేశాల ఆధిపత్యం ఎక్కువగా ఉండేది. అయితే ఇప్పుడు మాత్రం తెలుగు భాష ఆ స్థానాన్ని కైవసం చేసుకోవడం చూస్తుంటే మన భాష అక్కడి వారికి ఎంతలా కనెక్ట్ అయిందో అర్థం చేసుకోవచ్చు.

గత పదేళ్లలో 150శాతం మేర పెరుగుదలను తెలుగు భాష సాధించిందంటే అమెరికన్లు మన భాషను ఎంతలా ఇష్టపడుతున్నారో అర్థం చేసుకోవచ్చు. అమెరికాలో ఐటీ ఉద్యోగాల్లో భారతీయులే ఎక్కువగా ఉన్నారు. 1980 1990 లో అమెరికాలో ఏర్పడిన ఐటీ బూమ్ కారణంగా భారతీయులు అమెరికాకు వెళ్లి అక్కడే స్థిరపడిపోయారు. నాటి నుంచి అమెరికన్ కంపెనీలన్నీ కూడా భారతీయ ఐటీ విద్యార్థులకు ప్రాధాన్యం ఇస్తోంది. వీరిలో ఎక్కువగా మన తెలుగు వాళ్లే ఉంటూ వస్తున్నారు. అమెరికాలోని తెలుగు వారంతా మన సంస్కృతికి సాంప్రదాలయాలకే పెద్దపీట వేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అమెరికాలోని కొన్ని రాష్ట్రాలన్నీ ఏకంగా మన నెటివీటికి తగ్గట్టుగా మారిపోతున్నాయి. దీంతో అమెరికన్లు సైతం మన తెలుగు భాషను నేర్చుకునేందుకు ఆసక్తి చూపుతుండటం తెలుగువారికే గర్వకారణం.

అర్ధరాత్రి అటవీశాఖ అధికారులపై ముప్పేట దాడి

మెదక్, నవంబర్ 18: అర్ధరాత్రి అటవీ ప్రాంతాన్ని సరికివేసి భూమిని చదును చేస్తున్న గ్రామస్తులను అడ్డుకోవడానికి ప్రయత్నించిన అటవి శాఖ అధికారులపై గ్రామస్థులు దాడికి పాల్పడి చితక బాదిన సంఘటన పాపన్నపేట మండల పరిధిలోని నామాపూర్ గ్రామ శివారులో గురువారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. బాధిత అటవీశాఖ అధికారి సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పాపన్నపేట మండలం పరిధి అన్నారం బీట్ పరిధిలోని నామాపూర్ గ్రామ శివారులో 70వ కంపార్ట్మెంట్ ప్రాంతంలో సుమారు 20 ఎకరాల అటవీ భూమిలోని మొక్కలను ధ్వంసం చేసి గ్రామస్తులు భూమిని చదును చేస్తున్నారన్న విశ్వసనీయ సమాచారంతో అటవీశాఖ రేంజ్ అధికారి, సెక్షన్ అధికారి తోపాటు ఇరువురు బీట్ అధికారులు గురువారం అర్ధరాత్రి అటవీశాఖ ప్రభుత్వ వాహనంలో సంఘటన స్థలానికి చేరుకున్నారు. అటవీ భూమిని ట్రాక్టర్ల సాయంతో చదును చేస్తున్న గ్రామస్తులను అడ్డుకునేందుకు ప్రయత్నించేందుకు పూనుకొని వారిని వారించే ప్రయత్నంలో ఆగ్రహానికి గురైన గ్రామస్థులు అటవీశాఖ అధికారులపై కర్రలు, రాళ్లతో దాడికి తెగబడడంతో అనుకొని సంఘటన కు అధికారులు అక్రమార్కుల బారి నుండి తమ ప్రాణాలను కాపాడు కొనేందుకు అధికారులు పరుగులు పెట్టడంతో అక్రమార్కులు వారిని వెంబడిస్తూ చిత్రి యాల గిరిజనతండా వరకు గెదిమి దొరికిన వారిని దొరికినట్లు కర్రలతో దాడి చేశారు. చేసేది లేక అధికారులు తాము వచ్చిన వాహనం వరకు చేరుకొని వాహనంలో తప్పించుకొని పారిపోయే ప్రయత్నం చేస్తుండగ కోపాద్రికులైన గ్రామస్థులు వాహనంపై సైతం దాడికి పాల్పడడంతో వాహనం అద్దాలు పగిలిపోయాయి. దీంతో ఎలాగో అలా అధికారులు తప్పించుకొనిఎట్టకేలకు బయటపడ్డారు. ప్రస్తుతం మెదక్ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

75 గజాల్లోపు నిర్మాణాలకు ఒక్క రూపాయికే అనుమతి

హైదరాబాద్, నవంబర్ 18: టీఎస్ బీపాస్ ద్వారా 75 గజాల లోపు నిర్మాణాలకు కేవలం ఒక్క రూపాయికే ప్రభుత్వం అనుమతులు ఇస్తున్నదని పీర్జాదిగూడ మేయ ర్ వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్‌తో కలిసి టౌన్ ప్లానింగ్ అధికార

ఐఎఫ్ఎఫ్ఐ ఫియస్టాలో హోలా టు స్పెయిన్!

న్యూఢిల్లీ, నవంబర్ 18:అద్భుతమైన బీచ్‌లతో పాటు అనేక అంశాల్లో స్పెయిన్ మరియు గోవాల మధ్య చాలా సారూప్యతలు ఉన్నాయి. ఈ నవంబర్‌లో ఈ రెండు ప్రదేశాలు పరస్పరం వేడుకలు జరుపుకునేందుకు మరో సందర్భాన్ని కలిగి ఉన్నాయి. ఈ ఏడాది నవంబర్ 20 నుండి 28 వరకూ గోవాలో జరిగే 53వ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (ఐఎఫ్ఎఫ్ఐ) స్పానిష్ చిత్ర దర్శకుడు కార్లోస్ సౌరాను సత్యజిత్ రే లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డుతో సత్కరించనుంది. ఈ ఫెస్టివల్‌లో 'రెట్రోస్పెక్టివ్స్' అనే విభాగంలో కొంతమంది దర్శకుల ఉత్తమ చిత్రాలను కూడా ప్రదర్శిస్తారు.

మానవ భావోద్వేగాలను వ్యక్తీకరించే అత్యంత శక్తివంతమైన మాధ్యమాలలో సినిమా ఒకటి. దేశం నియంతృత్వం నుండి ప్రజాస్వామ్యానికి మారినక్రమంలో స్పానిష్ సమాజం చేసిన పోరాటాల నేపథ్యంలో ఈ భావోద్వేగాలను చిత్రీకరించిన కార్లోస్ సౌరా యొక్క చలనచిత్రాలు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందాయి. సౌరా ఫోటోగ్రఫీలో తన వృత్తిని ప్రారంభించారు. అలాగే పారిశ్రామిక ఇంజనీరింగ్ చదివారు. అయినప్పటికీ ఆయన త్వరలోనే ప్రపంచ వేదికపై చిత్రనిర్మాతగా తనదైన ముద్ర వేసారు మరియు అతని మూడవ చిత్రం లా కాజా(1966) బెర్లిన్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో సిల్వర్ బేర్‌ను గెలుచుకుంది. డిప్రిసా డెప్రిసా (1981), కార్మెన్ (1983), టాక్సీ (1997), టాంగో (1998) మరియు అనేక ఇతర చిత్రాలు అతనికి ఆస్కార్ మరియు కేన్స్ ఫిల్మ్‌తో సహా ప్రతిష్టాత్మక అవార్డులు మరియు నామినేషన్లను సంపాదించిపెట్టాయి. సంక్లిష్టమైన కథనంలో వాస్తవికత మరియు ఫాంటసీ ఉద్దేశపూర్వకంగా కలిసిపోయే సమయం మరియు స్థలం యొక్క అధునాతన వ్యక్తీకరణలను రూపొందించడంలో ఆయన సినిమా అత్యద్భుతంగా ఉంటుంది. కార్లోస్ సౌరా సృజనాత్మకతకు స్పెయిన్‌లోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా విమర్శకుల ప్రశంసలు లభించాయి.ఐఎఫ్ఎఫ్ఐ 53వఎడిషన్‌లో కార్లోస్ సౌరాకు చెందిన 8 ఎంపిక చేసిన చిత్రాలు " సెవన్త్ డే 7వ రోజు, అన్నా అండ్ ది వోల్ఫ్స్, పెప్పర్‌మింట్ ఫ్రాప్పే, కార్మెన్, క్రియా క్యూర్వోస్, ఐబెరియా, లా కాజా మరియు ది వాల్స్ కెన్ టాక్"లను 'రెట్రోస్పెక్టివ్స్' అనే విభాగంలో ప్రదర్శించడం ద్వారా అతనిని సత్కరిస్తుంది.

ఏదేమైనా ఈ వేడుకల్లో స్పానిష్ ఉనికి ఈ మహోన్నత వ్యక్తిత్వానికి మాత్రమే పరిమితం కాదు. ఫెస్టివల్‌లో ప్రతినిధులను అబ్బురపరిచేందుకు 7 సమకాలీన స్పానిష్ చిత్రాలు వేచి ఉన్నాయి. వీటిలో ఎడ్వర్డో కాసనోవా రచించిన లా పీటా(2022), కార్లోస్ వెర్ముట్ రచించిన మాంటికోర్(2022), అల్బెర్టో రోడ్రిగ్జ్ రాసిన ప్రిజన్ 77(2022), కార్లా సిమోన్ (ఇటలీతో సహ-ఉత్పత్తి), ఆల్కరాస్(2022), కథలు నాట్ టు బి టోల్డ్) సెస్క్ గే ద్వారా, పసిఫికేషన్(2022) ఆల్బర్ట్ సెర్రా (ఫ్రాన్స్, జర్మనీ మరియు పోర్చుగల్‌లతో సహ-ఉత్పత్తి) మరియు జామ్ బాలాగురో ద్వారా వీనస్ (2022) ఉన్నాయి. ఐఎఫ్ఎఫ్ఐ 53 ఫియస్టా హోలా (!) అని స్పెయిన్‌కు చెబుతున్నందున వీటితో పాటు మరిన్ని చిత్రాలను చూడవచ్చు.

కిడ్స్ కాన్వెంట్ స్కూల్ విద్యార్థులకు చెకుముకి టాలెంట్ టెస్ట్

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 18: (నేటినిజం ప్రతినిధి): జన విజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా చెకుముకి సైన్స్ సంబరాలు 2022 భాగంగా వేములవాడ పట్టణం కిడ్స్ కాన్వెంట్ స్కూల్లో శుక్రవారం చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ పరీక్షకు 8,9,10 తరగతికి చెందిన 100కు పైగా విద్యార్థులుహాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ద రక్షన్ వస్ఫియా, డైరెక్టర్ ఫస్సి ఉల్లా పరీక్ష నిర్వహణను పరిశీలించారు. అధిక సంఖ్యలో విద్యార్థులు హాజరపట్ల సంతృప్తి వ్యక్తం చేసి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం పాల్గొన్నారు.

ఉక్రెయిన్ యుద్ధం.. ఆసియా దేశాల సమస్య కూడా : ఫ్రాన్స్ అధ్యక్షుడు మక్రాన్

న్యూఢిల్లీ, నవంబర్ 18:ఉక్రెయిన్ యుద్ధం అనేది ఆసియా దేశాల సమస్య కూడా అని శుక్రవారం ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మక్రాన్ అన్నారు. కాబట్టి ఆసియా దేశాలు ఉక్రెయిన్‌పై రష్యా దాడిని వ్యతిరేకిస్తూ ఒక అంగీకారానికి రావాలని ఆయన కోరారు. థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌లో జరిగిన ఆసియా పసిఫిక్ ఎకనామిక్ కో-ఆపరేషన్ సదస్సుకి మక్రాన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వ్యాపార వేత్తలతో మక్రాన్ మాట్లాడుతూ.. ఉక్రెయిన్ యుద్ధం అనేది యూరోపియన్ దేశాల సమస్య మాత్రమే కాదు. ఆసియా దేశాల సమస్య కూడా. ఎందుకంటే..ఈ యుద్ధం కారణంగా ప్రపంచమంతా అస్థిరత నెలకొనే అవకాశం ఉంది. అందుకని ఉమ్మడి అంగీకారం కోసం ఫ్రాన్స్ ప్రయత్నిస్తోందని తెలిపారు.

ఈ ఏడాది ఫిబ్రవరి 24వ తేదీన రష్యా సైన్యం, ఉక్రెయిన్ మీద యుద్ధానికి దిగింది. ఈ యుద్ధంలో ఇప్పటివరకూ ఇరువైపులా లక్షల్లో సైనికులు చనిపోయారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, యూరప్‌లో అతిపెద్ద శరణార్థుల సంక్షోభానికి దారి తీసింది. ఉక్రెయినపై రష్యా దాడిని ఐక్యరాజ్యసమితి ఖండిస్తూ తీర్మానం ప్రవేశపెట్టింది. ఉక్రెయిన్ నుంచి రష్యా సైన్యాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసింది. అయితే.. ఈమధ్యే జీ 20 సదస్సు జరుగుతుండగానే రష్యా ఉక్రెయిన్ మీద క్షిపణుల వర్షం కురిపించింది.

'నో మనీ ఫార్ టెరర్' అంశం పై మంత్రుల స్థాయి మూడో సమావేశం

న్యూఢిల్లీ, నవంబర్ 18:కేంద్ర మంత్రివర్గం లో నా సహచరుడు శ్రీ అమిత్ శాహ్, ఇతర మహానుభావులు, విభిన్న దేశాల ప్రతినిధులు, ప్రపంచం నలు మూలల నుండి విచ్చేసిన పరిశోధన సంస్థ ల మరియు భద్రత బలగాల సభ్యులు మరియు ప్రియమైన నా మిత్రులారా,ఉగ్రవాదాని కి ఆర్థిక సహాయం అందుతుండడానికి వ్యతిరేకం గా జరుగుతున్నటువంటి మంత్రుల స్థాయి మూడో సమావేశం లో పాలుపంచుకోవలసిలసింది గా మీ అందరి కి స్వాగత వచనాలను పలుకుతున్నాను.

ఈ సమావేశం భారతదేశం లో జరుగుతూ ఉండడం అనేది ముఖ్యమైనటువంటి విషయం. ఉగ్రవాదం యొక్క బీభత్సాన్ని ప్రపంచం తీవ్రం గా పరిగణించడాని కి ఎంతో కాలం ముందుగానే మా దేశం ఆ అనుభవాన్ని చవిచూసింది. దశాబ్దాల తరబడి, ఉగ్రవాదం వివిధ పేరుల తో మరియు విభిన్న రూపాల తో భారతదేశాన్ని గాయపరచేందుకు యత్నిస్తూ వస్తోంది. మేం వేల సంఖ్య లో విలువైన ప్రాణాల ను కోల్పోయాం. అయితే, మేం సాహసం తో ఉగ్రవాదం పై పోరాడుతూ వచ్చాం.

ఉగ్రవాదాని కి ఎదురొడ్డి నిలవడం లో కృత నిశ్చయులై ఉన్నటువంటి ఒక దేశం యొక్క ప్రజల తో భేటీ అయ్యి వారితో మాటామంతీ జరిపే అవకాశం ప్రతినిధుల కు లభించనుంది. మేం ఒక దాడి ఘటన ను అయినా సరే, అనేక దాడుల తో సమానమైంది గా భావిస్తాం. పోయేది ఒక ప్రాణమే అయినప్పటికీ, అది అనేక ప్రాణాల నష్టం తో సమానం. కాబట్టి, ఎప్పటివరకు అయితే ఉగ్రవాదం మొదలంటా నాశనం అయిపోదో, అప్పటి వరకు మనం విశ్రమించనే విశ్రమించ కూడదు.

ఈ సమావేశం చాలా ముఖ్యమైనటువంటి సమావేశం. దీనిని కేవలం మంత్రుల సమ్మేళనం గా చూడ కూడదు. ఎందుకంటే, ఇది మానవాళి ని ప్రభావితం చేసేటటువంటి ఒక విషయాని కి సంబంధించింది. ఉగ్రవాదం తాలూకు దీర్ఘకాలిక దుష్ప్ర భావం, మరీ ముఖ్యం గా పేదల పైన, అలాగే స్థానిక ఆర్థిక వ్యవస్థ పైన ఎంతో భారీది గా ఉంటుంది. అది పర్యటన కావచ్చు, లేదా వ్యాపారం కావచ్చు.. ఏదైనా ఒక రంగం అదే పని గా బెదరింపులకు లోనవుతూ ఉండడాన్ని ఏ వ్యక్తీ హర్షించరు. మరి ఈ కారణం గానే ప్రజల యొక్క బ్రతుకు తెరువుల ను లాగేసుకోవడం జరుగుతుంది. ఉగ్రవాదుల కు అందుతున్నటువంటి ఆర్థిక సహాయం పైన మనం దెబ్బ తీయడం అనేది అన్నింటి కంటే ముఖ్యమైంది గా అయిపోతుంది.

వర్తమాన ప్రపంచం లో పరిశీలించినట్లయితే, అప్పుడు ఉగ్రవాదం తాలూకు అపాయాల ను గురించి ప్రపంచాని కి గుర్తు చేయవలసిన అవసరం ఏదీ లేదు. ఏమైనా, కొన్ని చోటుల లో ఉగ్రవాదాన్ని గురించిన కొన్ని తప్పుడు అభిప్రాయాలు ఇప్పటికీ ఇంకా నెలకొని ఉన్నాయి. వేరు వేరు స్థానాల లో జరిగే దాడుల కు వ్యతిరేకం గా ప్రతిస్పందన యొక్క తీవ్రత కూడా విధవిధాలు గా ఉండనక్కర లేదు. ఆ దాడులు ఎక్కడ జరిగాయి అనే విషయం పై ఆధారపడి భిన్నమైన స్పందన ఉండరాదు. ఉగ్రవాద సంబంధి దాడులు అన్నిటికి వ్యతిరేకం గా హెచ్చు తగ్గుల కు తావు ఉండనంత గా కోపం మరియు చట్టపరం గా చర్య తీసుకోవడం అవశ్యం. దీనికి అదనం గా, కొన్ని సందర్భాల లో ఉగ్రవాదుల కు వ్యతిరేకం గా చట్టపరం గా చర్యల ను తీసుకోవడాన్ని నిరోధించడం కోసం ఉగ్రవాదాని కి వత్తాసు పలుకుతూ పరోక్ష తర్కాలను సైతం వినిపించడం జరుగుతుంది. ఈ ప్రపంచ వ్యాప్త బెదరింపు తో తలపడవలసి వచ్చినప్పుడు అస్పష్టమైన వైఖరి కి ఏ అవకాశమూ లేదు. ఇది మానవజాతి మీద, స్వేచ్ఛ మీద, ఇంకా సభ్యత మీద జరిగినటువంటి దాడి అనే చెప్పాలి. దీనికి ఎటువంటి హద్దు రేఖ లు అనేవి లేనే లేవు. ఏకరీతి లో ఉండేటటువంటి, ఏకోన్ముఖమైనటువంటి మరియు సహనాని కి రవంత ఆస్కారం అయినా ఉండనటువంటి భావన తాలూకు బలం ద్వారా నే ఉగ్రవాదాన్ని ఓడించడం వీలుపడుతుంది.

ఒక ఉగ్రవాది ని ఎదుర్కోవడం మరియు ఉగ్రవాదం పైన యుద్ధం చేయడం.. ఈ రెండు కూడాను వేరు వేరు అంశాలు. ఒక ఉగ్రవాది ని ఆయుధ ప్రయోగం ద్వారా నిష్క్రియాపరుని గా/ నిష్క్రియాపరురాలు గా చేయవచ్చును. ఉగ్రవాదుల పట్ల తక్షణ ఎత్తుగడల తో ప్రతిక్రియ ను చేపట్టడం అనేది ఒక సైనిక సంబంధి విషయం అయితే కావచ్చు. కానీ, వ్యూహ రచన సంబంధి లాభాలు, వారి యొక్క ఆర్థిక అండదండల ను దెబ్బతీయడమే ప్రధానం గా సాగే ఒక విశాల వ్యూహాన్ని అనుసరించనప్పుడు ఆవిరి అయిపోతాయి. ఒక ఉగ్రవాది ఒక్కరే అవుతారు. కానీ, ఉగ్రవాదం అనే సరికి అది వ్యక్తుల కు మరియు సంస్థల కు సంబంధించిన ఒక సమాహారం. ఉగ్రవాదాన్ని దాని యొక్క వేళ్ళ తో సహా పెకలించివేయాలి అంటే గనక దానికి ఒక విస్తారమైనటువంటి నక్రియాత్మక సమాధానం అవసరపడుతుంది. మన పౌరులు సురక్షితం గా ఉండాలి అని మనం కోరుకొంటున్నట్లయితే, అప్పుడు మనం ఉగ్రవాదం మన ఇళ్ళ లోకి చొచ్చుకు వచ్చే వరకు వేచి ఉండ కూడదు. మనం ఉగ్రవాదుల ను తరుముతూ, వారికి వెన్నుదన్ను గా నిలచేటటువంటి నెట్ వర్క్ ను ఛేదించాలి, మరి వారి ఆర్థిక వనరుల ను దెబ్బ కొట్టవలసి ఉంటుంది.

ఉగ్రవాద సంస్థ లు అనేక మూలాల నుండి డబ్బు ను అందుకొంటూ ఉంటాయి అనేది అందరికి తెలిసిన విషయమే. ఆ మూలాల లో ఒక మూలం ఏమిటి అంటే అది కొన్ని దేశాల నుండి అందే సమర్థన యే. కొన్ని దేశాలు వాటి విదేశీ విధానం లో ఒక భాగం గా ఉగ్రవాదాని కి కొమ్ము కాస్తుంటాయి. అవి ఉగ్రవాదాని కి రాజకీయ వరవ్నైనటువంటి, సైద్ధాంతికమైనటువంటి మరియు విత్త సంబంధమైనటువంటి సహాయాన్ని అందిస్తాయి. క్రమబద్ధం గా యుద్ధం జరగడం లేదు అంటే దాని అర్థం శాంతే అని అంతర్జాతీయ సంస్థ లు తలపోయ కూడదు. ప్రచ్ఛన్న యుద్ధాలు సైతం అపాయకారి యే కాక హింసాత్మకమైనవి కూడాను. ఉగ్రవాదాని కి వత్తాసు పలికే దేశాల ను శిక్షించి తీరాలి. ఉగ్రవాదుల పట్ల సానుభూతి ని పుట్టించడానికి యత్నించే సంస్థల ను మరియు వ్యక్తుల ను ఒంటరుల ను చేసివేయాలి. అటువంటి వ్యవహారాల లో ఏ విధమైనటువంటి షరతుల ను అనుమతించరాదు. ఉగ్రవాదాని కి తెర ముందు నుండి మరియు తెర వెనుక నుండి లభ్యం అయ్యే అన్ని రకాలైన దన్నుల కు వ్యతిరేకం గా ప్రపంచం ఏకతాటి మీద నిలబడి దీకొనవలసిన అవసరం ఉంది.

ఉగ్రవాదానికి నిధుల అందజేత ప్రక్రియ లో సంఘటిత అపరాధం కూడా ఒక మూలం గా ఉంటోంది. సంఘటిత అపరాధాన్ని భిన్నమైన రూపం లో చూడ కూడదు. ఈ ముఠా లు తరచు గా ఉగ్రవాద మూకల తో గాఢమైన లంకెల ను ఏర్పరచుకొని ఉంటాయి. తుపాకుల ను రహస్యం గా మరియు చట్టవిరుద్ధం గా ఒక దేశం లోకి పంపించేటటువంటి/ తుపాకుల ను రహస్యం గా మరియు చట్టవిరుద్ధం గా స్వీకరించేటటువంటి కార్యకలాపాల లో, మత్తుపదార్థాల లో మరియు రహస్య వ్యాపారం లో దొరికే డబ్బు ను ఉగ్రవాదం లోకి మళ్ళించడం జరుగుతూ ఉంటుంది. ఈ ముఠా లు లాజిస్టిక్స్ పరం గా, కమ్యూనికేశన్ పరం గా కూడాను సాయపడుతుంటాయి. ఉగ్రవాదానికి వ్యతిరరేకంగా పోరాడడం కోసం సంఘటిత అపరాధాని కి వ్యతిరేకం గా చట్టవరమైన చర్యల ను తీసుకోవడం అత్యంత అవసరం. ఒక్కొక్క సారి చట్ట వ్యతిరేకం గా ఆర్జించిన సొమ్ము ను పరాయి ప్రాంతాని కి పంపించడం మరియు ద్రవ్య సంబంధమైన అపరాధాలు వంటి కార్యకలాపాలు సైతం ఉగ్రవాద సంబంధి నిధుల రూపాన్ని సంతరించుకొంటున్నాయి అని కూడా వెలుగు లోకి వచ్చింది. దీని పైన పోరాదాలి అంటే యావత్తు ప్రపంచ దేశాల మధ్య సమన్వయం ఏర్పడాలి.

ఈ కోవ కు చెందిన ఒక జటిలమైనటువంటి వాతావరణం లో, ఐక్య రాజ్య సమితి భద్రత మండలి, ఫైనాన్సుల్ ఏక్షన్ టాస్క్ ఫోర్స్ , ఫైనాన్సుల్ ఇంటెలిజెన్స్ యూనిట్ స్ మరియు ఎగ్ మాంట్ గ్రూపు లు చట్ట విరుద్ధ ధన ప్రవాహాలను గుర్తించడం లో, ఆటంక పెట్టడం లో మరియు చట్టపరమైన విచారణ చేసే క్రమం లో సహకారాన్ని పెంపొందింపచేస్తున్నాయి. ఇది గడచిన రెండు దశాబ్దాల కు పైగా కాలం లో, ఉగ్రవాదాని కి వ్యతిరేకం గా జరుగుతున్న యుద్ధాని కి ఎన్నో విధాలు గా దోహదపడుతూ వస్తోంది. ఇది ఉగ్రవాదాని కి నిధుల ను అందించడం లో పొంచి ఉన్న ముప్పుల ను అర్థం చేసుకోవడం లో కూడా సహాయకారి గా ఉంటున్నది.

ప్రస్తుతం, ఉగ్రవాదానికి సంబంధించిన శక్తి సామర్థ్యాలు మార్పునకు లోనవుతున్నాయి. శరవేగం గా సరికొత్త రూపు రేఖల ను సంతరించుకొంటున్న సాంకేతిక విజ్ఞానం అనేది ఇటు ఒక పరిష్కార మార్గం గా, అటు ఒక సవాలు గా కూడా నిలుస్తున్నది. ఉగ్రవాదానికి ధన సహాయం అందించడానికి మరియు ఉగ్రవాదులు గా నియామకాలు జరపడానికి కొత్త రకాలైన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడం జరుగుతున్నది. డార్క్- నెట్, ప్రైవేటు పద్ధతి న జారీ చేసేటటువంటి కరెన్సీ లు మరియు అన్య నూతన సాంకేతికతల తాలూకు సవాళ్ళు తలల ను ఎత్తుతున్నాయి. నూతన ఆర్థిక సహాయ సంబంధి సాంకేతికతల ను అందరూ అవగాహన చేసుకోవలసిన అవసరం ఉంది. ఈ ప్రయాసల లో ప్రైవేటు రంగాన్ని కూడా కలుపుకొని పోవడం ముఖ్యం. ఒక ఏకరూప అవగాహన, అడ్డగింపునకు ఏకీకృత ప్రణాళిక మరియు ఒక ఏకీకృతమైన నియమ నిబంధనల ను అమలులోకి తీసుకు రావలసి ఉన్నది. కానీ మనం ఎల్లప్పటికీ ఒక విషయం పట్ల జాగ్రత తో ఉండాలి. సాంకేతిక విజ్ఞానాన్ని తప్పుపట్టడం అనేది దీనికి సమాధానం కాబోదు. ఇంత కన్న ఉగ్రవాదాన్ని ఆనవాలు పట్టడానికి, దాని జాడల ను వెతకడానికి మరియు దానికి ఎదురొడ్డి నిలవడానికి సాంకేతిక విజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలి.

ఇప్పుడు, భౌతిక ప్రపంచం లో సహకారం ఒక్కటే కాకుండా వర్చువల్ జగతి లో సహకారం కూడా అవసరపడుతుంది. సైబర్ టెరరిజమ్ ను మరియు ఆన్ లైన్ రాడికలైజేశన్ ను విస్తరింపచేయడం కోసం మౌలిక నదుపాయాల ను ఉపయోగించుకోవడం జరుగుతున్నది. కొన్ని మారుమూల ప్రాంతాల నుండి మరియు ఆన్ లైన్ మాధ్యం ద్వారా ఆయుధాల ను ఎలా ప్రయోగించాలో అనే శిక్షణ ను ఇస్తాం అంటూ ప్రతిపాదన లు వస్తుంటాయి. కమ్యూనికేశన్స్, ఒక చోటు నుండి మరొక చోటు కు రాక పోక లు, లాజిస్టిక్స్ సహితం గా విభిన్న దేశాల లో ఈ గొలుసు కు అనేక లంకె లు ఉంటున్నాయి. ప్రతి ఒక్క దేశం తన అందుబాటు లో ఉన్న ఈ గొలుసు లోని ముక్క కు వ్యతిరేకం గా తప్పక చర్య తీసుకోగలుగుతుంది మరి ఆ దేశం ఈ పని ని తప్పక చేయాలి.

అనేక దేశాల లో వాటికంటూ సొంత చట్ట పరమైన సిద్ధాంతాలు, ప్రక్రియలు మరియు నిబంధనలు అంటూ ఉన్నాయి. సార్వభౌమ దేశాల దగ్గర వాటి ప్రణాళికల లో భాగం గా పనిచేసే అధికారం ఉంది. ఏమైనా, విభిన్న ప్రణాళిక ల మధ్య గల తేడాల ను తీవ్రవాదులు దుర్వినియోగ పరచుకొనేందుకు అవకాశం ఇవ్వకుండా కూడా మనం సావధానం గా ఉండవలసిందే. దీనిని ప్రభుత్వాల మధ్య విస్తృతమైన సమన్వయం మరియు అవగాహన ల ద్వారా అడ్డుకోవడం సాధ్యపడుతుంది. సంయుక్త కార్యకలాపాల నిర్వహణ, రహస్య సమాచారం విషయం లో సమన్వయం మరియు పరదేశీ దోషుల ను/అపరాధుల ను అప్పగించడం వంటివి ఉగ్రవాదాని కి విరుద్ధం గా జరిగే యుద్ధం చేయడం లో సహాయకారి అవుతాయి. సమూల సంస్కరణ వాదం సమస్య ను మరియు అతివాదం సమస్య ను కలసికట్టు గా పరిష్కరించడం సైతం ముఖ్యం. సమూల సంస్కరణ వాదాని కి ఊతాన్ని ఇచ్చే వారు ఎవరైనా సరే, వారి కి ఏ దేశం లోనూ నిలువ నీడ అనేది దొరకకూడదు.

గడచిన కొన్ని నెలలు గా, భద్రత కు సంబంధించిన విభిన్న పార్శ్వాల పై అనేక సమావేశాల ను భారతదేశం లో నిర్వహించడం జరిగింది. భారతదేశం న్యూ ఢిల్లీ లో ఇంటర్ పోల్ యొక్క మహా సభ కు ఆతిథేయి గా వ్యవహరించింది. ఐక్యరాజ్య సమితి భద్రత మండలి యొక్క ఉగ్రవాద వ్యతిరేక సంఘం తాలూకు ప్రత్యేక సమావేశం ముంబయి లో జరిగింది. ఈ యొక్క 'నో మనీ ఫార్ టెరర్' సమావేశం లో ఉగ్రవాదాని కి నిధుల అందజేత కు వ్యతిరేకం గా ప్రపంచాన్ని గతిశీలం కలిగింది గా మలచడం కోసం భారతదేశం చేయూత ను అందిస్తున్నది. మనం ఉగ్రవాదం పై జరుగుతున్న యుద్ధాన్ని తరువాతి మజిలీ కి తీసుకుపోవడం కోసం యావత్తు ప్రపంచాన్ని కూడగట్టాలన్నదే మా ఉద్దేశ్యం గా ఉంది.

టీఆర్ఎస్‌తోనే రాష్ట్రానికి భవిష్యత్ : మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్, నవంబర్ 18:సీఎం కేసీఆర్ నేతృత్వంలోని టీఆర్ఎస్‌తోనే ఈ రాష్ట్ర భవిష్యత్ ముడిపడి ఉన్నదని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ స్పష్టం చేశారు. టీఆర్ఎస్‌పై అన్ని పార్టీలు ఏకమై దాడులకు దిగుతున్నాయని, తిప్పికొట్టేందుకు కార్యకర్తలు సంసిద్ధులు కావాలని పిలుపు నిచ్చారు. శుక్రవారం కరీంనగర్‌లోని పద్మనాయక కళ్యాణ మండపంలో జరిగిన జిల్లా టీఆర్ఎస్ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్‌తో పాటు పలువురు ఎమ్మెల్యేలతో కలిసి మంత్రి గంగుల కమలాకర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. ఒకప్పుడు తెలంగాణ ప్రజలు కోరుకుంటే ఆవిర్భవించిన టీఆర్ఎస్ అనే ఆయుధంతో సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు. ఇప్పుడు బంగారు తెలంగాణగా తీర్చిదిద్దారని, ఇక్కడి అభివృద్ధిని సంక్షేమాన్ని చూస్తున్న దేశ ప్రజలు కేసీఆర్ నాయకత్వంలోనే మరో ఆయుధాన్ని కోరుకుంటున్నారని అదే బీఆర్ఎస్ ఆవిర్భావమని అన్నారు. కార్యకర్తలు పార్టీకి అండగా ఉండి దేశ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేదిశగా అడుగులు వేయాలని కోరారు.

మంత్రులుగా ఉన్న తమపై రాళ్లు వేస్తున్నారని, బురద జల్లుతున్నారని మండిపడ్డారు. మనం ప్రజలకు జవాబుదారులమని మంత్రి స్పష్టం చేశారు.

ప్రభుత్వ పరంగా మన పాత్ర మనం నిర్వహించి రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. రాష్ట్ర భవిష్యత్తు, మన భావితరాల భవిష్యత్తు కోసం టీఆర్ఎస్‌ను బతికించుకోవాలని అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధిని సాధించి పచ్చబడిన తర్వాత మళ్లీ ఆంధ్రోళ్ల నుంచి ముప్పు కనిపిస్తున్నదని అన్నారు. రాష్ట్రాన్ని దోచుకునేందుకు ప్రతిపక్ష పార్టీలు కుట్రలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు. చంద్రబాబు మళ్లీ కుట్రలు చేస్తున్నారని, కొందరు పాదయాత్రలు చేస్తున్నారని అన్నారు.

మునుగోడు ఉప ఎన్నికల్లో కష్టపడి పని చేసి విజయాన్ని ముద్దాడగలిగామని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఆ కసి, పట్టుదల ప్రతి కార్యకర్తలో కనిపించాలని చెప్పారు. కార్యకర్తల రక్షణే తమ ధ్యేయని, పార్టీని కాపాడుకోవల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని అన్నారు. దాడులు చేయడం మన ఉద్దేశం కాకపోయినా ప్రతిపక్ష పార్టీలు చేసే దాడులను తిప్పికొట్టాలని అన్నారు. అవకాశాలు అందరికి వస్తాయని, ఓపికతో వేచి ఉండాలని కార్యకర్తలను కోరారు.

'కాప్రా'లో వేగంగా అభివృద్ధి పనులు

హైదరాబాద్, నవంబర్ 18: కాప్రా డివిజన్‌లో ఈ ఆర్థిక సంవత్సరంలో (2022-2023) రూ.9.8 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. వీ టిలో గత ఏడాదికి సంబంధించి రూ.8.14కోట్లతో చేపట్టిన 22 స్పిల్ ఓవర్ పనులు, ఈ ఏడాది మంజూరైన రూ.1.66కోట్లతో చేపట్టిన 14 పనులు .. మొత్తం రూ.9.8 కోట్లతో 36 రకాల అభివృద్ధి పనులు పారంభించారు. వీటిలో రూ.1.95 కోట్లతో చేపట్టిన 17 అభివృద్ధి పనులను అక్టోబర్ ఆఖరు వరకు పూర్తి చేయగా, రూ.3.65 కోట్లతో చేపట్టిన 9 అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. రూ.4.17 కోట్లతో చేపట్టే 8 అభివృద్ధి పనులను ప్రారంభించాల్సి ఉంది. రూ.3.5లక్షలతో చేపట్టాల్సిన ఓ పనిని రద్దు చేశారు.కాప్రా డివిజన్‌లో డ్రైన్‌లు, అంతర్గత రోడ్ల నిర్మాణం కోసమే ఎక్కువ నిధులు కేటాయించినట్లు అధికారుల అందించిన వివరాలను బట్టి తెలుస్తోంది. డివిజన్‌లో స్టార్మ్‌వాటర్ డ్రైన్‌ల నిర్మాణం కోసం రూ. 4.04కోట్లు కేటాయించి మంజూరు చేయగా.. వీటిలో రూ.1.89 కోట్లతో రెండు స్టార్మ్‌వాటర్ డ్రైన్‌ల నిర్మాణ పనులు కొనసాగుతుండగా, రూ.2.16 కోట్లతో మరో రెండు నిర్మాణ పనులు చేపట్టాల్సి ఉంది.

4 అంతర్గత బీటీ రోడ్ల నిర్మాణం కోసం రూ.1.74కోట్లు, 2 అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం కోసం రూ.28లక్షలు మంజూరు కాగా వీటిలో ఇప్పటి వరకు రూ.10.20లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పని పూర్తి అయింది. రూ.17. 80 లక్షలతో చేపట్టాల్సిన ఓ సీసీ రోడ్డు పని ఇంకా కొనసాగుతున్నది. నాలాల డీసిల్టింగ్ పనుల కోసం రూ. 32లక్షలు కేటాయించగా ప్రస్తుతం ఆ పనులు కొనసాగుతున్నాయి. రూ.34.50లక్షలతో శ్మశానవాటిక పనులు చేపట్టాల్సి ఉండగా ఆ పనులను ఇంకా చేపట్టలేదు. రెండు కమ్యూనిటీ హాళ్లు నిర్మించేందుకు రూ.32లక్షలు మంజూరు కాగా వాటిలో రూ.9.95 లక్షలతో నిర్మించే ఒక కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తి కాగా, రూ.22 లక్షలతో చేపట్టాల్సిన కమ్యూనిటీహాల్ పనులు ఇంకా కొనసాగుతున్నాయి.

విశాలాక్షి సాహిత్య మాస పత్రిక
శ్రీమతి గన్నవరపు సీతాలక్ష్మిగారి సౌజన్యంతో...
సంక్రాంతి ప్రేమ కథల పోటీ
ప్రేమ ప్రేమను ప్రేమిస్తుంది. ప్రేమ ఒక రాగరంజిత రసానుబంధం
ప్రేమకు ఏ ఒక్కరూ దూరం కాలేరు. ప్రేమ అన్ని వయస్సులలోనూ ,
అన్ని బంధాలలోనూ ఉత్తేజం కలిగించే ఒక ఉత్ప్రేరకం
బహుమతులు
రూ. 10,000/-
మొదటి బహుమతి రూ. 5000/-
ద్వితీయ బహుమతి రూ. 3000/-
తృతీయ బహుమతి రూ. 2000/-
● ఒకరు ఒక కథ మాత్రమే పంపాలి ● డిటిపి లేదా చేతి వ్రాత ఏదైనా పర్వాలేదు
● పోస్ట్ , కొరియర్, రిజిస్టర్ పోస్ట్ ఎలాగైనా పంపవచ్చు ● మెయిల్ , వాట్సప్ లకు
పరిశీలన కుదరదు ● న్యాయ న